శ్రీరస్తు

అనుభవసారము

మహాకవి పాలకుఱికి సోమనాథకవి ప్రణీతము

"విక్రమార్కాగ్రేసర"

శ్రీబండారు తమ్మయ్య

శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్యగార్ని చేఁ

బరిష్కృతము.



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

All Rights Reserved.]

1955 [Price Rs. 1—

పద్యకావ్యములు

		ప్రతి 1-కి రూ. అ.
ఆచ్చలెకుఁగురామాయణము	...	2 8
ఆడవిబుద్ధులు	...	0 12
ఆనంతనిగ్రహందము, (ఛందోనుశాసనము)	...	2 0
అనిరుద్ధచరిత్రము, కవుపర్తి అబ్బయామాత్యప్రణీతము	...	1 0
ఆప్తకవీయము, క్రొత్తషూర్పు	...	5 0
ఆప్తకీయవిమర్శ, శ్రీరిడుగు రామమూర్తిగారిది	...	0 12
ఆంబరీషోపాఖ్యానము, సటీక	...	0 8
ఆముక్తమాల్యద, (విష్ణుచిత్తీయము), సటీక	...	8 8
ఆంజనేయదండకము, హనుమత్స్తుతిదండకము	...	0 4
ఆశ్వలాయనగృహ్యసూత్రము, ద్విపద, లఘుటీక	...	0 12
ఆంధ్రీభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు	...	15 0
ఆంధ్రీభారతము, పద్యకావ్యము:—		
ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు	...	1 8
,, టీక, పాఠప్రతి	...	8 0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	11 4
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...	7 3
శాంతిసప్తకము	...	7 8
ఆది సభాపర్వములు కలసంపుటము	...	4 0
ఆరణ్యపర్వము	...	4 0
విరాటోద్యోగపర్వములు	...	4 0
భీష్మద్రోణపర్వములు	...	4 0
శల్యసౌప్తికస్త్రీపర్వములు	...	4 0
శాంతిపర్వము	...	4 0

1
శ్రీరస్తు RGK101B(2)

అనుభవసారము

మహాకవి పాలకుఱికి సోమనాథకవి ప్రణీతము

"విమర్శకాగ్రేసర"

శ్రీబండారు తమ్మయ్య

శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్యగార్లచే

బరిష్కృతము.



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

1955

All Rights Reserved.

Printed by

V. VENKATESWARA SASTRULU

of V. RAMASWAMY SASTRULU & SONS

AT THE 'VAVILLA' PRESS

Madras.—1955.

అనుభవసారము

పీఠిక

వీరశైవకవివతంసుఁడు పాల్కురికి సోమనాథమహాకవి రచించిన గ్రంథములలో మొదటిది యనుభవసారము. సోమనాథుఁడు వీరశైవమతప్రవర్తకుఁడగు బసవేశ్వరునిగూర్చిన వాఙ్మయమునకెల్లను మూలపురుషుఁడు. అయినను నీగ్రంథమున బసవేశ్వరుని ప్రశంసయే కానరాదు. బసవ అను నామోచ్చారణమునఁనే యొడలు మఱచునంతటి భక్తిపారవశ్యముగల సోమనాథకవి బసవనెనుగూర్చి బాగుగాఁ దెలిసినవెనుకనే యీగ్రంథము వ్రాసియుండినచో నం దాతనిఁ దప్పక స్మరించియే యుండును. కాని యిందు మూఁడు సీసపద్యములలో (7-8-9) ఆరాధ్యసంప్రదాయ (మార్గశైవ) ప్రవర్తకుఁడైన మల్లికార్జున పండితుని ప్రశంసగలదు. మఱియు సోమనాథుని కవితాగురువగు కరస్థలము విశ్వనాథుని స్తుతియు నిందుఁ గలదు.

ఆ. నిమలచిత్ప్రకాశ విశ్వేశువరమూర్తి, వినయవర్తి భువనవినుతకీర్తి
విభుకరస్థలంబు విశ్వేశుకారుణ్య, జనితవినుతకావ్యశక్తియుఁతుఁడ.

(33 ప.)

సోమనాథుని ద్విపద బసవపురాణగద్యయందును నీకవితాగురుప్రశంస గలదు.

ఇది యసంఖ్యాత మాహేశ్వరదివ్య, పదపద్మసౌరభభ్రమరాయమాణ
జంగమలింగ ప్రసాదోపభోగ, సంగతసుఖసుధాశరధినిమగ్న

సుకృతాత్మ పాలుకురికి సోమనాథ, సుకవిప్రణీత మై శోభిల్లి తనరి
చరలింగఘనకరస్థల విశ్వనాథ, వరకృపాంచితకవిత్వస్ఫూర్తిఁ బేర్చి
చనుబసవపురాణ మనుకథయందు, ననుపమంబుగఁ బ్రథశ్వాసమయ్యె.

ఈకవితాగురు నామోల్లేఖనము సోమనాథుని యితర కృతులలోఁ గనరాదు. బసవేశ్వరునందలి భక్తిపారవశ్యము పండఁబోఁతన నిండువయస్సులో రచించి యాబసవనికే యంకిత మొనర్చిన కడపటికృతి యగు పండితారాధ్యచరిత్రయవతారికలో

"బసవనిపుత్రుండ బసవగోత్రుండ, బసవేశు శ్రీపాదపద్మశేఖరుఁడ
బసవనిఁబొగడఁబాల్పడుకవీంద్రుండ, బసవన్నఁ బొగడఁ బాల్పడుపాఠకుండ
బసవన్నదూత నే బసవన్నబంట, బసవన యిలు పుట్టు బానిసకొడుక
బసవన్న లెంక నే బసవన్నలింగి, బసవన్నపన్నల పన్న గావునను."

అని యుదాత్తమగు భక్తిభావముతో భృత్యాచారముతోఁ దన బసవతన్మయత్వమును బ్రకటించుటలో సోమనాథుఁడు "బసవగోత్రుండ" అని యుల్లేఖించినను వీరశైవమత సంప్రదాయానుగుణముగ సోమనాథుఁడు తన కులగోత్రములను మొదటి కృతియగు నీయనుభవసారమునందే

"భృంగిరిటగోత్రుఁడను గురు, లింగతనూజుండ శివకులీనుఁడ దుర్వ్యా
సంగవివర్జితచరితుఁడ, జంగమలింగప్రసాదసత్వాఢ్యుండన్. (ప. 32)

అనుపదమ్మున వివరించియున్నాఁడు. కావున నీపరిస్థితుల నెల్లఁ బర్యాలోచింప నీప్రథమకృతిని రచించు నెలప్రాయము నాఁటికి సోమనాథున కాంధ్రదేశీయుఁడగు మల్లికార్జునపండితుని మాంధ్రభాషాకృతులతోనే విశేషపరిచయము కలిగి యాతని యందలి భక్తి నిందుఁ బ్రకటించెననియు నప్పటి కాతనికిఁ గర్ణాట

భాషాపాండిత్యముగాని యాభాషలో బసవేశ్వరుఁడు రచించిన కృతులతోడి పరిచయముగాని, తన్మూలకమయిన బసవభక్తిపారవశ్యముగాని కుదిరియుండలేదనియుఁ దలంచుట సమంజసముగాఁ గనిపించును.

ఈగ్రంథము 242 పద్యములుగల లఘుకావ్యము. ఇది గోడగి త్రిపురారి యను భక్తున కంకితము. అద్వైతవేదాంతమున శ్రీశంకరాచార్యులవారి 'అపరోక్షానుభూతి'వలె నీ యను భవసారము వీరశైవమతసారమును వివరించుచున్నది. ఇందులో శైవము, శివలింగము, లింగధారణము, వీరశైవము, జీవయాత్ర సాధనసాధ్యము లనుసూక్ష్మవిషయములు, గురుమహిమ, భక్తి స్వరూపము, భక్తులలక్షణము, భక్తిమహిమ, భావక్రియార్చనా విధి, లింగార్చనావిధి-షట్‌స్థలస్వరూపము అను స్థూలవిషయములతో సమన్వయము చేయఁబడి వీరశైవతత్త్వము నిరూపింపఁబడినది.

మతవిషయమునకన్న సాహిత్యవిషయమున ననుభవసారము ప్రాచీనాంధ్రవాఙ్మయమున నొక విద్వన్నాథుఁడు ద్విపదరచనముసనే సిద్ధహస్తుఁడని ప్రాయము. కాని యీగ్రంథ మాతఁడు వృద్ధుఁడనందె వేసినచేయియని తిక్కన, శ్రీనాథాది మహద్విషయమున మార్గదర్శకుఁడయ్యెనని స్పష్టముచున్నది. ఇందులో త్రిభంగి, క్రౌంచపదము, మాలిని, మానిని, తరువోజవృత్తములు ప్రయత్రిభంగివృత్తమునకు లాక్షణికుల కిందులోనిదిగ

క్రౌంచపదము నన్నెచోడుని వృత్తముకన్న భిన్నముగ నున్నది. అనఁగా ప్రథమదళమున యతి పాటింపఁబడినది. సీసపద్యముల యందు సమత గలదు. శ్రీతో ప్రారంభించి, మంగళమహాశ్రీతో గ్రంథము ముగించినాఁడు.

ఇందు ద్విప్రాసకందములు, సర్వతః ప్రాససీసములు, చతుర్విధకందము లనుచిత్రకవితలు గూడఁ గలవు. ఇవియన్నియుఁ బ్రాచీనలక్షణలక్షితములై యున్నవి. మఱియు "అరకానికిఁ గొనఁడు, రెంటికిం జెడిన రేవఁడు" అను జాతీయములు తొలుత నీగ్రంథమునందే ప్రయుక్తములైనవి.

కేవలము వీరశైవమతవ్యాప్తికొఱకే రచితమైనను, నీ గ్రంథమున సోమనాథుని తరువాతి కృతులలోఁ గాననగు పరమతనింద, మతావేశము లేకపోవుటచే నిది నేఁడు పఠనీయ గ్రంథముగా నుండఁదగినది. ఇందలి పద్యములశైలికి నిమిడికకు నీ కింవిషగణను లుదాహరించుచున్నాము.

ని, భక్తికిఁ, బరిచర్య, కృతార్థమఁటకి భయమును, వ్రతత
ను, దగు సచ్చరితకు నిస్పృహయు నొప్పు సద్భక్తినిధీ!
ని, చేఁతకు, నలయమి, పలుకులకు వినయ, మారాధన క
స్తును, మతి, కలిమికి వినులియును నొప్పుఁ గరుణాంబునిధీ!
ను శివార్చనాపరవశవ్యాప్తిం బ్రమోపంబునఁ
బు నహర్నిశంబు శివలింగధ్యానసంపన్నుఁ డై
లు నపారసారవివిధస్తోత్రప్రలాపంబులం
మహానుభావసుఖవార్ధిం భక్తుఁ డుద్యద్గుణా!

సోమనాథుని కవితావార్థియం దిక్లే పాఠకులు తేలుదురు గాత!

ఈ గ్రంథమును మొట్టమొదట మామిత్రులు కీ॥ శే॥ శ్రీరంగపట్టణపు సుబ్రహ్మణ్యదేవరగారు 1916 వ సంవత్సరములో రాజమహేంద్రవరమునందలి శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాలలో ముద్రించి ప్రకటించియున్నారు. కాని సరిగా బరిష్కృతము గాకుండుటచే బెక్కుదోషము లాముద్రణమునందు నిలిచిపోయినవి. తరువాత దీని వ్రాతప్రతిని శ్రీసుబ్రహ్మణ్యదేవరగారే మాకొసఁగియుండిరి. దీనికిఁ దాళపత్రప్రతు లరుదుగా నున్నవి. ప్రాచ్యలిఖితపుస్తకశాలయందలి ప్రతితో సంప్రతించి యిప్పు డీపరిష్కృతముద్రణముఁ గావించితిమి. ప్రథమముద్రణములో లోపించిన 91, 187, 193, 211, 229, 238 పద్యములు తాళపత్రప్రతినిబట్టి యిప్పు డిందుఁ గ్రొత్తగఁ జేర్పఁబడినవి. మఱియు 163 వ పద్యములో సీసము నాల్గవపాదము నుత్తరార్ధము, ఎత్తుగీతి ప్రథమపాదము, 242 వ పద్యములో 3, 4 పాదములు పూర్వముద్రణమున లోపించి యున్నవి. అవి యిందుఁ గూర్పఁబడినవి. 233 వ పద్యము చతుర్విధకంద మునకు లక్షణమునకు సరిపడునట్లు ద్వితీయ, తృతీయ, చతుర్థ కందములనుగూడ నీముద్రణమునఁ జూపితిమి. ముఖ్యములయిన తావులలోఁ బ్రస్తుత ముద్రణమందలి పరిష్కృతపాఠములకు భిన్నములయిన తాళపత్ర, ప్రథమముద్రణపాఠముల నాయా పుటుల యడుగున సూచించితిమి. ఇట్టు లీప్రాచీనగ్రంథము

వ్రాఁతప్రతులతోను బూర్వముద్రిత ప్రతితోను సరిచూచి, పరిష్కరించి ముద్రించుటలో మాకుఁదోడ్పడిన శైవవాజ్మాయాభిమానులు శ్రీనిడుదవోలు వేంకటరావుగారికి, శ్రీబండారు తమ్మయ్యగారికి, శ్రీ తిమ్మావజ్ఝుల కోదండరామయ్యగారికి మేమెంతయుఁ గృతజ్ఞులము.

చెన్నపురి
1-8-55.

ఇట్లు,
వావిళ్ల వేంకటేశ్వరులు.

శ్రీ

అనుభవసారము

ఉ. శ్రీగురులింగజంగమవిశిష్ట[1]విభేదసదన్వయంబులన్
శ్రీగురులింగజంగమముఁ జెప్పఁ ద్రిమూర్తి[2] నిరూఢమైచనున్
శ్రీగురులింగజంగమవిశేషము లేకముగాఁ దలంచి యా
శ్రీగురులింగజంగమవశీ[3]కృత మౌమదిఁ గొల్చి సమ్మతిన్. 1

క. పరమపగుం బరమేశ్వరుఁ
బరమానందస్వభావు భక్తి నుతింతున్
గురులింగము హరలింగముఁ
జరలింగము శాంత్యతీతు శంభున శరణున్. 2

క. భవనాశుఁ బాపనాశను
వివిధేంద్రియవిషయనాశు వినుతింతు సదా
శివు శివదేవు శివాత్మకుఁ
బ్రవిమలవిజ్ఞాను భర్గు భక్తనిధానున్. 3

క. పశుపాశవినిర్ముక్తునిఁ
బశుపాశపతిన్ భజింతుఁ బశుపాశవిసృ
ష్టశరీరు విముక్తి[4]ప్రద
కుశలున్ విశ్వేశు విమలు గురు హరు శరణున్.

---

1. మహామహిమంబు వేఁడెదన్. 2. నిగూఢ. 3. కృతమై. 4.

గురులింగం బుత్పత్తికి
హారలింగము నిత్యసత్క్రియాస్థితికిని ద
చ్చరలింగము మాయాసం
హారణమునకు నాదికర్త లని తలఁచి మదిన్.

5

క. భంగిగఁ బూజాక్రియలకు
లింగత్రయ మనఁగఁ బరఁగు లెక్కింపఁగ నే
కాంగం బై చను శ్రీగురు
లింగం బని త్రివిధలింగలీనాత్ముఁడ నై.

6

సీ. శ్రుతి "ఏక ఏవ రుద్రో న ద్వితీయాయ
తస్థే" యనుట యథార్థంబు దలఁప
నవల "నణోరణీయా న్మహతో మహీ
యా" నన నదియె యనూనపదము
[1]పంబి "యవాగ్గోచరం" బను "[2]నప్రాప్య
మనసా సహ" యనుమాట నిజము
ఏదియుఁ గా దనియెడిపర మేశుఁడే
యెంతయు ననియెర్గి యెఱుఁగ ననక

ఆ. ఎట్టు లనుచు సంశయింపక శివతత్త్వ
సారగద్యపద్యసమితి శివుని
మహిమఁ దెల్పినట్టిమల్లికార్జునపండి
తయ్యగారిఁ దలఁతు ననుదినంబు.

7

సీ. వేదముల్ ధర "సర్వవేదేష్యతో భవ"
తనఁగఁ బరఁగులింగ మతిశయిల్లు

---

1. రహి" స ఏ వాగోచరం బన." 2. అవ్యాప్త.

నెఱి "శ్వపచోఽపి మునిశ్రేష్ఠ యస్తు లిం
గార్చనే రత" యన నట్లు నమ్మి
ప్రీతి "స రుద్రైవ భూతలే" యని "తత్ర
సన్నిహిత శ్శివ" యన్న యదియుఁ
దగ" స చ పూజ్యో యథాహ్యాహ" మ్మనఁగను
నేత్రాంగక్రియాపాత్ర మగుచు

ఆ. జంగమంబుఁ గాంచి [1]చరలింగపరవశ
భాతి నుభయలింగభక్తియుక్తి
మహిమఁ దనరినట్టి మల్లికార్జున పండి
తయ్యగారిఁ దలఁతు ననుదినంబు. 8

సీ. ఆది "రుద్రేణాత్త మశ్నంతి రుద్రేణ
పీతం పిబంతి" ప్రఖ్యాతిశ్రుతుల
న్నిగమాంత 'మతికిల్బిషం స్యా ద
నర్పితం' బనెడుసిద్ధాంతములను
నవికలసిద్ధాంతనివహోక్తి "లోభా న్న
ధారయే" త్తనుశివధర్మములను
శివధర్మశాస్త్రదృష్టిఁ "బ్రసాద మేవ భో
క్తవ్య" మనుపురాణకాండములను

ఆ. సిద్ధ మనుచు వేదసిద్ధాంతశాస్త్రపు
రాణతతుల మలహర ప్రసాద
మహిమఁ దెలిపినట్టి మల్లికార్జున పండి
తయ్యగారిఁ దలఁతు ననుదినంబు. 9

---

1. చని; చను.

అనుభవసారము

క. ప్రాక్తనభక్తానీకము
వ్యక్తిగ మత్ప్రాణలింగమంద నియుక్తా
సక్తమతిఁ దలఁచి నూతన
భక్తులఁ బ్రణుతించి తత్కృపాకలితుఁడ నై. 10

క. నిరవధిగణ్యుఁడు ధన్యుం
డరిషడ్వ్యాపహారుఁ డఘదూరుఁడు సు
స్థిరచారిత్రుఁడు పాత్రుఁడు
పురహరువరమూర్తి చిత్ప్రిపూర్తి [1]తలంపన్. 11

క. త్రిభువనవంద్యుఁ డనింద్యుఁడు
నభవధ్యానప్రవీణుఁ డసమానుఁడు భ
క్తభయాపహారుఁడు ధీరుం
డభిమతశీలుండు వరదయాళుఁడు పేర్మిన్. 12

క. మంగళభక్తిసమేతుఁడు
జంగమసన్మానదానచర్యాపేతుం
డంగవికారాతీతుఁడు
సంగతభక్తైకదేహజాతుఁడు పేర్మిన్. 13

క. మనసిజహరవ్రతశీలుఁడు
ఘనతర నాదప్రవీణగానవిలోలుం
డనుపమకీర్తివిశాలుఁడు
జననుతుఁడు గతప్రపంచజాలుం డరయన్. 14

క. శివయోగానందసుధా
ర్ణవ[2]విహారణ నిరతిశయనిరంతరసౌఖ్యో[3]

---

1. ఁదలంతున్. 2. దాన. 3. కారణ.

అనుభవసారము

త్సవలీలాపరతంత్రుఁడు
శివ[1]చరణస్మరణవిమలచేతస్కుండున్. 15

క. అన్నీలకంధరూపిత
సన్నుతగురుసిద్ధలింగసారదయాసం
పన్నకరాబ్జోదయుఁడన
మున్నయదేవుండు వెలయు ముల్లోకములన్. 16

క. ఆమున్నేశ్వరగురుది
వ్యామృతహస్తావతంసుఁడతికారుణ్యో
ద్దామతనూజుఁడు [2]శిష్టుఁడు
శ్రీమద్గురుసత్పదాబ్జసేవారతుఁ డై. 17

క. గోడగ మగుసంసారము
గోడగ మని తెలుపఁ బూని గోపతియెదురన్
గోడగ మాడెడికతమున
గోడగినాఁవయ్య నాఁగఁ గొఱలు ధరిత్రిన్. 18

క. పరవనితాజనదూరుఁడు
పరమర్మపరాపకారపరనిందాని
ష్ఠురచిత్తుఁడు సత్యవచో
విరహితచరితుండు తత్త్వవేత్త తలంపన్. 19

క. ఆనావనాఖ్యునకు లిం
గానర్పితభోగవిరహితాత్మునకుఁ బ్రసా
దానూనసత్యసౌఖ్య
శ్రీనిధికి మహానుభవవశీకృతమతికిన్. 20

---

1. శరణ. 2. శిష్య.

క. అగ్రతనూజుఁడు సద్భ
క్తాగ్రాహకచెన్నసీలకంఠపదాంభో
జగ్రహణాంతఃకరణస
మగ్రసుఖామృతపయోధిమగ్నుఁడు ప్రీతిన్. 21

క. గురుభావోద్భవహృదయే
శ్వరసంజాతప్రసాద[1]సంభ్రమమథన
స్ఫురితానందసముద్భవ
పరవశమానసమహానుభావుఁడు భక్తిక్. 22

క. ఏకసతీవ్రతచరితుం
డేకాగ్రమనఃప్రపూరితేంద్రియ[2]గుణలిం
గైకాత్మక ప్రమథనసు
ఖైకాంతనిశ్చాంతపరవశాత్ముఁడు పేర్మిన్. 23

క. గురులింగహస్తజాతుఁడు
గురులింగపదాబ్జభృంగగురుతరమతి స
ద్గురులింగప్రాణుఁడు శ్రీ
గురులింగాఖండభక్తికోవిదుఁ డెలమిన్. 24

క. త్రిపురారిభక్తియుక్తుఁడు
త్రిపురారిమహిష్ఠనామధేయుఁడు సాక్షా
త్త్రిపురారిమూర్తి గోడగి
త్రిపురారి మదీయసత్కృతికి నొడయుఁడు గాన్. 25

క. గురులింగజంగమస్థల
శరణస్తోత్రప్రసాదసంవిత్పదమున్

---

1. సంభవ. 2. గుణి. 3. సంగ.

అనుభవసారము

గురుభక్తిపూర్వకంబుగ
విరచింతు మదీయభక్తి వినుతింపంగన్. 26

చ. గురు నుతియింతు సంతతము ఘోరభవాంబుధితారణార్థి నై
హరుఁ బ్రణుతింతు లింగమథనార్థసముద్భవచిత్సుఖార్థి నై
శరణులఁ గీర్తి సేయుదుఁ బ్రసన్నకటాక్షనిరీక్షణార్థి నై
యిరవుగ నొండుభంగి నుతియింపమి నాకు నిజవ్రతంబుగన్. 27

క. మదనారిభక్తమండలి
నుదరార్థము పొగడువాని యుక్తిఁ దలంపన్
సదమలరత్నవితానముఁ
బదడుక సరిఁ బోల్చునట్టిపగిదియె కాదే. 28

క. కావున భక్తానందము
వావిరి నీప్సితము గాఁగ వర్ణింతు లస
ద్భావనఁ గృతి సత్కావ్యక
లావేదులు మెచ్చఁ గావ్యలపనము నెగడన్. 29

క. అనుభవసారం బనఁగా
మనసిజహరు శుద్ధభక్తిమార్గము వేదో
క్తనిరూఢిఁ బురాణవహ
స్యనియుక్తిని [1]విస్తరింతు నది యెట్లనినన్. 30

క. వారక వేదపురాణ
ప్రారంభార్థముల నెల్లఁ [2]ద్రచ్చుఁగ 'హంస
క్షీరమివాంభసి' యనుగతి
సారమె కొని తెలుపువాఁడ సద్గురుకరుణన్. 31

---

1. విన్నవింతు. 2. ద్రవ్యక:

భృంగిరిటగోత్రుఁడను గురు
లింగతనూజుండ శివకులీనుఁడ దుర్వ్యా
సంగవివర్జితచరిత్రుఁడ
జంగమలింగప్రసాదసత్కీర్తిఁయుండన్. 32

గురుమహత్త్వము

గీ. విమలచిత్కీర్తి విఘ్నేశువరమూర్తి
వినయవర్తి భువనవినుతకీర్తి
విభుకరస్థలంబు విఘ్నేశుకారుణ్య
జనితవినుతకావ్యశక్తియుతుఁడ. 33

క. అనయము పాలకుఁడీకిసో
మనాథుఁడనఁ బరఁగువాఁడ మానవసంస
ర్గనివర్తకుఁడను గురుభ
క్తినిరూపితమానసుండఁ గృతకృత్యుండన్. 34

క. చెప్పుదు సద్భక్తావళి
యెప్పుడుఁ గొనియాడుచుండ నిల నీకావ్యం
బొప్పు శివానుభవంబున
లెప్పం బై వెలయులింగలీలల నొలయన్. 35

గురుస్థలము

క. అది యెట్లనినను భక్తికిఁ
గుదురు గదా గురుపదాబ్జగురుతరమహిమం
బది మున్ను విస్తరించెద
విదితము గురుభక్తిమహిమ వినుఁ త్రిపురారీ ! 36

అనుభవసారము

సీ. అఖిలవేదాతీత మగుమూలమంత్రాక్ష
రములకు నతని వాక్యముల తేట
యయ్యష్టరాత్మకుం డగులింగమూర్తికా
తనిమనోభావంబు జనితభూమి
యాలింగమూర్తికి నాశ్రయం బైనశై
రణుని కాతని కరాగ్రంబు తల్లి
యమ్మహాశరణున కాభరణం బైన
భక్తి కాతని పదాబ్జములె యూత
ఆ. యట్టిభక్తి కాది యైనజీవన్ముక్తి
కతని ఘనదయామృతావలోక
నంబె పరమపదవి యమ్మహత్తరకీర్తి
నొప్పుగురునిమహిమ జెప్పఁ దరమె. 37

క. జ్ఞానాతీతుని నతివా
జ్ఞానసగోచరుని గురుని మహిమ నుతింపం
గా నలవియే [1]మదీయ
జ్ఞానమనోద్గతము లైనశబ్దార్థములన్. 38

సీ. అచ్యుత బ్రహ్మసాగోచరుం డయ్యశ్రీ
వరశుద్ధభక్తైకవత్సలుండు
నన్నాదబిందుకళాతీతుఁ డయ్యనా
శ్రితశిష్యవర్గసంతతికుటుంబి
స్థిరసత్పరవ్యోమసింహాసనుం డయ్యసా
[2]ధకాత్మాంభోజషట్పదుండు

---

1. తదీయ. 2. సాజకా.

పరమాణుతరమహత్తకమూర్తి యయ్యె స
ల్లింగజంగమప్రాణలీయమూర్తి

ఆ. యనఁగ వినఁగ నాది కాది యై సన్నతి
నెగడఁ బొగడ మహిమఁ దగిలి మిగిలి
యున్న యసదృశప్రసన్నైకసద్గురు
మూర్తిఁ గొలువ కెట్లు ముక్తి దొరకు? 39

క. దుర్మలదుష్టపురాకృత
కర్మేంధననిచయదాహకాశలనిచితాం
తర్మహితజ్ఞానానలు
నిర్మలగురుమూర్తిఁ గొలుతు నిరుపమభక్తిన్. 40

క. గురుభక్తి దురితనాశని
గురుభక్తి యగణ్యపుణ్యగోచర మాన
గ్గురుభక్తి భక్తిబీజము
గురుభక్తియె సహజముక్తి గురుభక్తినిధీ! 41

క. గురుభక్తి దళితసంస్కృతి
గురుభక్తి సమస్తరోగకులగిరిపతి య
గ్గురుభక్తి భక్తిహేతువు
గురుభక్తియె సహజముక్తి గురుభక్తినిధీ!. 42

క. గురుభక్తి మలనివారిణి
గురుభక్తి విశుద్ధతత్త్వగుహ్యాంతర మ
గ్గురుభక్తి భక్తిదీపిక
గురుభక్తియె సహజముక్తి గురుభక్తినిధీ!. 43

అనుభవసారము

క. గురులింగైక్యవిభేదము
గురులింగాశ్రవణమతియు గురువంచనమున్
గురు'తత్త్వాద్వైతంబును
గురుపాతక మంద్రు బుధులు గురుభక్తినిధీ !. 44

క. గురుమంత్రాధఃకృతియును
గురునాజ్ఞోల్లంఘనంబు గురువిముఖతయున్
గురురంత్రాన్వేషణమును
గురుపాతక మంద్రు బుధులు గురుభక్తినిధీ !. 45

క. గురుసద్గుణవంచనమును
గురువంశామాన్యతయును గురువిస్మృతియున్
గురుదుర్గుణప్రకటనమును
గురుపాతక మంద్రు బుధులు గురుభక్తినిధీ !. 46

క. గురుసన్నిధి గర్వించుట
గురుసన్నిధిఁ దన్నుఁ దాన కొనియాడుటయున్
గురుసన్నిధి శంకింపమి
గురుపాతక మంద్రు బుధులు గురుభక్తినిధీ !. 47

క. గురువాక్యోదాసీనత
గురుపాదధ్యానవిరతి గురు[3]హంకృతియున్
గురుమార్గాతిక్రమమును
గురుపాతక మంద్రు బుధులు గురుభక్తినిధీ !. 48

క. గురుని సపంక్తిని గుడుచుట
గురుని [4]సమాసనమునందుఁ గూర్చుండుటయున్

---

1. తత్త్వా. 2. కృతమును. 3. వంకృతి. 4. సమానంబునందు.

గురుని సమళయ్య లొందుట
గురుపాతక మంద్రు బుధులు గురుభక్తినిధీ !.

క. గురుహస్తాగ్రతనూజుల
గురుపుత్రకళత్రమిత్రగోత్రాదులఁ ద
ద్గురురూపముగాఁ దలఁపమి
గురుపాతక మంద్రు బుధులు గురుభక్తినిధీ !. 50

క. ఓపి మనోవాక్కాయ
వ్యాపారములందు గురుదయాత్మకరసథా
రూపాత్రుఁడు గాఁడేనిక్
ష్మాపాత్రుఁడు భక్తుఁడే? కుమార్గవిదూరా !. 51

క. గతి మతియు దెసయు దిక్కును
బతియును తలి దండ్రి తోడు ప్రాణము నర్థ
ప్రతతియు బంధుఁడు విద్యా
న్నతియుఁ సద్గురుఁడ కాఁడె నారయఁపుత్రా ! 52

శా. గురుమూర్తి యనుకల్పతరు వొప్పుఁ దత్తరు
మూలంబు కరుణావిలోలదృష్టి
యాదర్శశాఖోన్నతి యాజ్ఞామహత్త్వ మ
య్యుపశాఖ లాదితత్త్వోదితములు
పల్లవంబులు శ్రుతుల్ ప్రసవముల్ మంత్రముల్
ఫలము లింగంబు తత్పరిమళంబు
జంగమబోధలసారంబు నిత్య! ప్ర
సాదాదికనయనోత్సవము ముక్తి

---

1. ప్రభాదీపస్యాయనోత్సవము.

అనుభవసారము

ఆ. యగుచు నాది కాది యగుచు నఖండితం
బగుచు సకలనిష్కళాంగ మగుచు
నభిమతార్థదాయి యగుచు శిష్యావళిం
దన్నుఁ జేర్చుకొనును దాత యగుచు. 53

క. హేతువులు పాఱి దృష్టాం
తాతీతం బై పరాంత మగుచున్నపరం
జ్యోతి మఱి తానె యిల గురు
వై తనరుట శిష్యరక్షణార్థము గాదే? 54

క. భక్తునకు గమ్యమాన మ
భక్తునకు నగమ్య[1]మానపద మగుటం బ్ర
వ్యక్తిగ గురురూపము భయ
[2]భక్తులకును బట్టు దానిఁ బట్టుఁగఁ దరమే? 55

క. భయ మది భక్తికి హేతువు
క్రియ గొన సద్భక్తి ముక్తికిని హేతువు ని
శ్చయముగ భక్తులకుం ద
ద్భయమె ప్రధానంబు భక్తి[3]పారీణతకున్. 56

క. నియతియె భక్తికి జీవము
భయ మది మును ప్రాణపదము భావాదికళ
ద్ధియ చైతన్యము తగు స
త్క్రియ శృంగారంబు భక్తికిం ద్రిపురారీ!. 57

క. శివభక్తులయెడ భయమును
శివునెడ నతివీరగుణము శీలంబులయం

---

1. మూల. 2. భక్తినికాతొంట దాన. 3. పారీణంలకుఁ.

దవికల్పం బగుచలమును
భవియెడ రోఁతయును వలయు భక్తుల కెందున్. 58

క. కామంబు భక్తి రతియెడఁ
దా మఱి క్రోధంబు దేహధర్మములయెడన్
వ్యామోహాము భక్తులయెడ
శ్రీమతిలోభంబు వలయు శివపూజయెడన్. 59

క. మదమాత్సర్యంబులు మది
[1]వదలినకార్యములు గాఁగ వర్తించుచు నె
మ్మదిఁ జనునాతని జన్మం
బది సఫలము; కానినాఁడు నది శ్లాఘ్యంబే? 60

{ శివపూజావసరసావధానము / లింగస్థలము }

సీ. లింగార్చనక్రియాసంగతి శృంగార
రసమును నద్భుతరసముఁ దోఁప
ననయంబు జంగమార్చన సేయుచో శాంత
రసము భయానకరసముఁ దోఁప
సంసారసంపదల్ చర్చించుచో హాస్య
రసమును బీభత్సరసముఁ దోఁప
దుష్టేంద్రియంబులఁ దూలించుచో రౌద్ర
రసమును నతివీరరసముఁ దోఁప

ఆ. నెల్లజీవరాశియెడలను గారుణ్య
రసముఁ దోఁప భక్తి రమణఁ బరఁగు

---

1. వదలని

నవరసైకరసికుఁ డవివేకదూరుండు
భక్తుఁ డొక్కరుండె ప్రస్తుతింప. 61

క. కష్టభవ మెొల్ల ననియెొడి
శిష్టాచారంబుకలిమిఁ జెప్పఁగఁ దరమే?
దుష్టేంద్రియవిజయత్వం
బిష్టమతిం బడయలేనియెొడఁ ద్రిపురారీ!. 62

క. ఇంద్రియపరవశుఁ డధముం
డింద్రియనిగ్రహుఁడు భక్తియెొడ మధ్యముఁ డౌ
నింద్రియజయుఁ డుత్తముఁడు శి
వేంద్రియసంధాయకుఁడు మహేశుఁడు కాఁడే? 63

క. పంచేంద్రియముల మదిఁ [1]దూ
లించి మనోగతియు లింగలీనంబుగ భా
వించిన భక్తుం డటు గా
కించుక మఱచినను భక్తుఁడే? త్రిపురారీ!. 64

క. విగ్రహసకలేంద్రియముల
నిగ్రహలీలానిరూఢి నిలుచునది సదా
నుగ్రహశివపదవశవిష
యగ్రహణసుఖంబు దొరకు నంతకు నియతిన్. 65

క. సద్భక్తు లెల్లఁ దన యు
ద్యద్భయభక్తికిని మెచ్చు నాత్మేశుఁడుతా
సద్భావమునకు మెచ్చు జ
గద్భరితగుణా[2]ఢ్య! నడవఁగావలయు మహిన్. 66

---

1. సేవించి. 2. ఢ్యునట్లు గా.

క. ఏయెడ భక్తుఁడె భక్తని
కాయం బిల మెచ్చ బాహ్యగతి మెలఁగండే,
నాయంతర్గతియు మనో
నాయకుఁ డీశుండు మెచ్చ నడవండేనిన్? 67

క. తను నేయుభక్తి తాఁ జే
యను విహితం బట్లు గాక యన్యులఁ జేయం
బనుచుట సజ్జనభక్తికి
ననుచిత మె ట్లనిన సత్క్రియాభరణాంకా!. 68

క. సంతతము నెట్టి యాప్తులఁ
గాంతలఁ గవయంగఁ గుడువఁ గట్టఁగఁ దా నై
కంతుహరు పూజ సేయఁగ
నెంతశఠుం డైన బనుచునే? త్రిపురారీ!. 69

క. తా [1]నురవడించె నేనియుఁ
గానంగా రాదు భక్తికిఁడ యెఱుఁగ కుదా
సినుం డైనం జెడు నటు
గాన వివేకంబు భక్తిగతి త్రిపురారీ!. 70

క. [2]ఊరువిడికిఁ దెలివి; భక్తికిఁ
బరిచర్య; కృతార్థమతికి భయమును; వ్రతత
త్పరతకుఁ జలమును; దగుస
చ్చరితకు నిస్పృహయు నొప్పు సద్భక్తినిధీ!. 71

క. వల్లభునకుఁ బలఁపు; చేఁతకు
నలయమి; పలుకులకు వినయ; మారాధన క

---

1. నురువడించె. 2. ఊరువడికి.

గ్గల మగు[1]నేమమ్మును మతి
కలిమికి [3]వినతియును నొప్పుఁ గరుణాంబునిధీ!. 72

క. జ్ఞానికి శాంతంబును నవ
ధానికి లింగార్పితముల తాత్పర్యంబున్
దానికి నుచితంబును నభి
మానికి నపగమియు నొప్పు మహితగుణాఢ్యా! 73

క. ఎట్టి వ్రతస్థుం డైనను
నెట్టి మహాభక్తుఁ డైన నెన్నఁ[3]గఁబడుఁ దా
బట్టిన నియమంబులు [4]తుద
ముట్టినచో బీఱువోకమున్నె మహాత్మా! 74

క. ఒడలును బ్రాణము [5]మానస
మొడమియుఁ గొనియాడ కవసరోచిత మైనం
గడఁగి నివేదింపక చొ
ప్పుడునే సద్భక్తి? భక్తిపారీణమతీ!. 75

ఉ. మంచిగ నిత్యధర్మనియమవ్రతతత్పరుఁ డై దయాత్ముఁ డై
సంచితపుణ్యుఁ డై గుణవిచారదుఁ డై శివలింగపూజలం
దంచితసక్రియానిరతుఁ డై చరియించిన; భక్తుఁడే మనో
వంచకుఁ డైనఁ బ్రాణధనవంచకుఁ డైన సదోచితంబులన్. 76

క. ఒడ లిది నాయది యన్నన్
జెడు నొడ లది లేక భక్తి సేయఁగరా ద
య్యొడలు గొని యుండియును దా
నొడలిగుణంబులను బొరయకుండఁగ వలదే? 77

---

1. నేమానము. 2. వినుతి. 3. గలఁడు. 4. తను. 5. మానము నుడికం.

క. ఆదిపురాతనభక్తా
పాదితవచనములఁ దనరు[1]పక్వాత మది సం
పాదింప కెట్లు కొలువక
వాదమె కా కవునె భక్తి? వశభక్తినిధీ!. 78

ఉ. భక్తులు చన్నమార్గ మది పాటిగఁ దప్పక భక్తుఁ డైయథా
శక్తిని భక్తి సేయు టది సత్పథ మట్లును గాక యమ్మహా
భక్తులు పల్కినట్లు తనప్రాప్తియె తాఁ బలుకంగఁజేయఁ బ్ర
వ్యక్తముగాఁ జరింప; భవవారణ సజ్జనభక్తికారణా!. 79

ఉ. ఒప్పుగ భక్తిసత్పథ[2]నయోక్తులు సెప్పక యున్కి మేలు సూ
చెప్పుటకంటెఁ దాను నొగిఁ [3]జెప్పినయ ట్లుపదేశమయ్యెనే
జెప్పెడి దానిలోనఁ గడుఁ జిక్కిన మాటుల నైన నిల్పి ముం
దప్పక యుండఁగా వలదె? తామసదూరగ! తత్త్వపారగా!.80

క. ఇది భక్తి యిది క్రమం బని
యెదిరికి నుచితంబుఁ జెప్పునెడ భక్తుఁడు దా
నెదిరికిఁ జెప్పినయట్టుల
ముదమున నడవంగ వలదె ముట్టినచోటన్. 81

చ. ముదము వహింప హేతువులు ముప్పిరి యై మదిసొంపు పెంపు
నఁ, మృదుమధురోక్తు లింపడర మెచ్చులు దీటుకొనంగ నర్థి
సం,పద దళుకొత్త సాంగముగ భావము లల్లనఁ బల్లవించున
ట్లైదిరి భజింపఁగాను వలదే శివభక్తకథాప్రసంగతిన్. 82

చ. నిక మిది భక్తియుక్తి యన నేరక నోరికి వచ్చినట్టు తా
నొకటికి వేయుఁ బన్నుచును నొడ్డరియడ్డరి మాట లాడుచుఁ

---

1. పక్వము. 2. నియోక్తులు. 3. జెప్పఁగనట్లు.

బకపక నవ్వుచుఁ గెలని భావము దూలఁగఁ బల్కునట్టి య
వ్వికలునిగోష్ఠికిఁ జొగసి విందురె సజ్జనమార్గ మందురే?. 83

మ. కడు వేడ్కఁ శివభక్తగోష్ఠి వినుచోఁ గంపించుచుఁ మగ్నుఁ
డై, యెడ లెల్లం జెవులై ప్రసన్నముఖుఁ డై యుద్యత్ప్ర
మోదాత్ముఁ డై, యడరంగా బ్రమదాశ్రుధార లవి నేత్రా
పాంగసంజాత మై, తొడరఁ ముత్పులకాంకితాంగుఁ డయి
భక్తుం డున్నఁ గా కొప్పునే. 84

చ. అసదృశభక్తగోష్ఠి వినునట్టియెడఁ వెడమాట లాడుచుఁ
[1]నుసులుచుఁ గంటగింపుచు వినోదము సేయుచు నిద్రఁ బొందు
చుఁ, వినుగుచు మీఁదు చూచుచు భువిం గలవార్తలు
ద్రవ్వునట్టిపా,లసు నట నుండనీఁ జనునె? లాలితభక్తమనోను
రంజనా!. 85

క. అస్తవ్యస్తున కెఱుక, స
మస్తేంద్రియమగ్ననకు వివేకబుద్ధియు [2]న
ప్రస్తుతవాదికి గోష్ఠియు
నాస్తికునకుఁ గృపయుఁ గలదె? నారయపుత్రా! 86

క. జూదరికి బొంకుఁ బొరయమి;
[3]పాదలికిని భక్తివలని భయమును, విషయా
హ్లాదికిఁ బ్రసాదభోగా
స్వాదనసుఖమును నసంభవము త్రిపురారీ! 87

క. దుర్గుణికిఁ గీర్తి, గర్వికి
భర్గార్చన, క్రోధికిని దఘఃఫల, మరిష

---

1. నుసురులు. 2. నప్రస్తుతి యవాది. 3. పాదరి.

డ్వర్గపరతంత్రునకు నప
వర్గసుఖంబును నసంభవము త్రిపురారీ!. 88

చ. జనవిను[1]తాశ్రయా! విధివశం బగునే సుఖదుఃఖసంఘముల్ ?
తనవశమే శుభాశుభవితానము? కర్మవశంబె పుణ్యపా
పనిచయ? మిన్నియుం గుడుపఁ బాఁపఁగ నీశుఁడె కర్త యై
చనుఁ, దనరఁగఁ గూడునే [2]విధికృత మ్మని కర్మముఁ గూర్చి
పల్కఁగన్. 89

చ. కులమును రూపుఁ బ్రాయమును గూరిమి యర్థము గల్గి యాత్మ
లో, మలహరుభక్తి లేక చనుమానవుజన్మ మదెట్టు లన్నఁ దా
విలసితహావభావగుణవిభ్రమసంపద లెల్లఁ గల్గి [3]సం
చలనపుభక్తి లేక మనుజంతువిధం బగు సద్గుణాకరా! 90

చ. హరుఁ డనుకల్పవృక్షు మమృతాంశుధరుం డనుకామధేను వీ
శ్వరుఁ డనుపెన్నిధాన మహిపవల్లభకుండలుఁ డట్టిసుధాబ్ధి
శ, కరుఁ డనుమేరు వుండఁ దమకన్నులఁ గానక వాంఛితార్థ
ముల్, సురపతిఁ గొల్చినం దమకుఁ జూప్పడునే శివభక్తశేఖరా!

చ. హరువిభవంబు భర్గునిలయంబు సదాశివు రాజ్యలక్ష్మి శం
కరు ముద మిచ్చునాజ్ఞ విషకంఠుని యాభరణంబు నిర్జిత
స్మరు సుఖలీల నాఁ బరఁగు సజ్జనభక్తి; తదీయభక్తిత
త్పరులకు భుక్తిముక్తు లవి బ్రాతులె? సజ్జనభక్తశేఖరా! 92

ఉ. ఆఱుడిబోధలం బొదలి యాదిమతంబులు నూకి స్వేచ్ఛమై
వేఱొక బుద్ధులంబలి వి[4]శేషమతంబుల భక్తియుక్తులఁ

---

1. తాశ్రయా. 2. విధియుఁ దన్నును. 3. సంచలమతి ముక్కు లేక చనుజంతువిధంబున. 4. మదంబు.

మాఱుగఁ బల్కుచుఁ గురువుమేరలఁ బోక చరించువారికిఁ
జాఱును గాక భక్తి సహజం బగునే? వరభక్తివర్ధనా!. 93

చ. అవిరళలింగపూజయు నిరంతరసద్గురుభక్తియుక్తియుఁ
సవినయజంగమార్చనయు సత్యము శౌచము సచ్చరిత్రయుం.
దవిలి ప్రసాదసేవయును దా నొడఁగూర్పక వట్టిమాటలం
దవునె యుదాత్తభక్తి సుగుణాకర! శ్రీకర! [1]దోషిభీకరా!. 94

క. కింకయుఁ [2]గపటము శౌర్య మ
హంకారము మచ్చరంబు నన్యతంబును ని
శ్శంకితవృత్తియుఁ దమలో
శంకరుభక్తులకుఁ జనునె? సత్యవిచారా! 95.

క. క్రోధంబుఁ బగయు నరయ వి
రోధంబును [3]డాంబికంబు రోషమనీషా
గాథలుఁ దమలో మిథ్యా
బోధలు భక్తులకుఁ జనునె? పురుషనిధానా!. 96

క. సడ్డలు బండపదంబులు
వడ్డాచారంబులును వివాదముఁ జలముఁ
వెడ్డరిమాటలుఁ దమలో
గొడ్డాచారములు తగ వగునె? సర్వజ్ఞా!. 97

క. సుస్థిరుఁ డై సజ్జనభ
క్తిస్థితి వర్తించునట్టిధీరుఁడు భక్తుం
డస్థిరమతి స్వేచ్ఛాభ
క్తిస్థితి వర్తించునతని దేవుఁడె యెఱుఁగున్. 98

---

1. దోష. 2. కవచము. 3. దంభకంబు.

క. కడుఁ గలిసియు భక్తులయెడ
నెడమడు గది లేమి భక్తి [1]యెన్నిక కెక్కున్
వెడమాటలఁ గలియుచు మది
నెడమడు గై యునికి భక్తియే? త్రిపురారీ!. 99

చ. అలయక మోచి దున్నియును నంకముఁ జొచ్చియు నష్ట
వృత్తియై, గొలిచియుఁ జోరుఁ డై చనియుఁ గూలి యొన
ర్చియు విద్య చూపియుఁ, వలి వ్యవహార మాడియును
వార కవస్థలఁ బడ్డఁ గాని తాఁ, గలుగదు భుక్తి; ముక్తి మును
గల్గునె సోమరి వట్టిమాటలన్. 100

క. తను వొగ్గి ప్రాణ మవ్వియు
ధన మెదు రిచ్చియును భక్తిఁ దాఁ బడయుట వ్రేఁ
గనినం దనువును బ్రాణము
ధనమును వంచింప భక్తి దగ దొరకునొకో!. 101

క. నిత్యంబు గానియెడలికిఁ
బ్రత్యహమును బెద్ద దుఃఖపడవలె నన్నన్
నిత్యపదం బగుభక్తికి
నత్యంతము దుఃఖపడక యగునె మహాత్మా!. 102

క. ఘనభక్తి కటకటా! లే
దనువగయును భక్తి చాల దనువగయును భ
క్తి నిజంబు నాకు నెట్లగు
ననువగయును గలుగ భక్తి యఁగుఁ ద్రిపురారీ!. 103

---

1. యెన్నికకునైన.

చ. మృడుకృప లేక భక్తిం దరమే పడయంగ ననంగ నేల ముక్
వడిగొని క్రేపు ప్రీతిం గుడువక గుడువక మొద వంతఁ
జేపున, వ్రాడువున భక్తుఁ డర్థిం గొలువక గొలువక శివుఁ
డిచ్చు భక్తి గా, కెడపునె యట్లు గాన కొలు వెంతయు
మేలుర సద్గుణాకరా!. 104

క. అయ్యెడినో కాదో కా
దయ్యెడినో యనుచు సంశయం బుడిగి శివున్
నెయ్యం బెలర్పఁ గొలిచిన
యయ్య కవశ్యమును భక్తి యగుఁ ద్రిపురారీ!. 105

క. సచ్చరితుం డై నడవక
యిచ్చునె తనుఁ జేరి కొలువ కిల నరపతియున్
సచ్చరితుం డై నడవక
యిచ్చునె తనుఁ జేరి కొలువ కీశుం డనఘా!. 106

క. భక్తుల నవమానింపమి
భక్తుల కరయంగ భక్తి భక్తికి మూలిక్
భక్తులకుఁ గాదు కావున
భక్తులకుం గర్త భక్తి భక్తినిధానా!. 107

క. భక్తుఁడు [1]తా నై చను స
ద్భక్తుండును దక్కు-భక్తిపరు లెల్లను సు
వ్యక్తిగ శివరూపమ యని
భక్తినిరంతరమహానుభవసుఖవార్ధి!. 108

---

1. తానైనను సద్భక్తుండును దక్కు.

క. భ క్తి గలనాఁడె భ క్తులు
భ క్తునిఁ బాటింతు రతఁడు భ క్తియు వదలఁ
భ క్తులు చేరరు గావున
భ క్తియె సౌభాగ్య మంద్రు భ క్తుల కెందున్. 109

క. భూతియు రుద్రాడులు న
త్యాతతబహు వేషరచన లవి తొడవులె? సం
ప్రీతిగ భ క్తునకును బ్ర
ఖ్యాతిగ సద్భ క్తి తొడవు గాక మహాత్మా!. 110

క. ముట్టినచోఁ దను 1విడువక
దిట్టతనంబునను భ క్తి ధీరుఁడ ననుచుఁ
బిట్టాడెడిసందేహికిఁ
బుట్టునె వైరాగ్యగుణము? బుధజనవినుతా!. 111

క. భ క్తుండు విషయి యైనన్,
భ క్తుఁడు నిర్విషయి యైనఁ బాటింపరు స
ద్భ క్తులు; భ క్తియు నిర్విష
యో క్తియుఁ గలయతని మెత్తు రుచితాభరణా!. 112

క. భ క్తిపరతంత్రుఁ డై చను
భ క్తునిఁ గడు వలతు రంద్రు భ క్తులు వలవఁ
భ క్తపరాధీనుఁడు త
ద్భ క్తుని రక్షించు శివుఁడు భవభయదూరా!. 113

క. వంటని దుర్వ్యసనంబుల
2పెంటకుఁ గా కీశుభ క్తిపెంపునకుం గా

---

1. విడువఁగ. 2. పెంటగు.

కుంటఁ జెడు [1]భక్తుఁ డాసల
రెంటికి నెడ తాఁకి చెడ్డరేవనిభంగిన్. 114

క. వంచకునకుఁ గపటునకుం
గుంచితునకు దుర్వ్యసనికిఁ గుటిలాత్మునకున్
గించునకు భక్తిగుహ్యం
బించుకయునుఁ జెప్పఁ [2]గలదె యీడ్యచరిత్రా!. 115

క. లింగసువిధానికంబెను
జంగమసువిధాని మేలు సద్భక్తియెడన్,
లింగోభయసువిధాని కి
లం గలరే సవతు చెప్ప? లలితగుణాఢ్యా!. 116

క. హరభక్తుఁ డేని నింద
బొరయునె? హింసాగుణంబుఁ బొందునె? యొరులం
దిరియునె? యొరుమర్మముఁ దా
నరయునె? యసత్యంబు పల్కునయ్యె? మహాత్మా!. 117

ద్వంద్వప్రాస కందములు

క. కన్నిడునే పరసతులకుఁ
దన్నిడునే భక్తుఁడన్యదైవంబులకున్,
వెన్నిడునే భవములకును
మున్నిడునే మనము విషయములకు మహాత్మా!. 118

క. చేరునె మానవసంగతిఁ
గోరునె దుర్వ్యసనసుఖముఁ గుటిలాత్ముం డై

---

1. భక్తి వాసల. 2. గలరె.

పాఁ గోష్ఠియెడం
గోరునె పరధననిషక్తి గుణరత్ననిధీ!. 119

క. కొనునే నిషిద్ధపాకము
వినునే శివదూషణంబు వే ఱొకక్షోవం
జనునే సద్భక్తుఁడ నే
ననునే గర్వించి భక్తియందు మహాత్మా!. 120

క. కూడునె యుపాధిగుణముల
నోడునె వంచించి యవసరోచితముల రెం
డాడునె సద్భక్తుఁడు గొం
డాడునె భవవిపినముల మహానందాత్మా!. 121

క. జాఱునె నియమవ్రతముల
మీఱునె శివునాజ్ఞ [1]నెందు మితి గడవక ముఁ
బాఱునె పలుక్షోవలకును
దాఱునె భక్తుండు భక్తతతిఁ ద్రిపురారీ! 122

క. పెట్టునె భక్తుఁడు భవికిని
మెట్టునె మున్నన్యపదము [2]మెయ్యొఱపులఁ దా
ముట్టునె లింగార్పిత
మెట్టైనను బ్రతుకఁ దలఁచునే త్రిపురారీ!. 123

క. ఇల భక్తుఁడు సుఖదుఃఖం
బులయెడ బొబ్బిడక వంతఁ బొందక యవి యి

---

1. యంగ- 2. ఱెరపుల

మ్ముల లింగాధీనం బని
నిలుచుం గా కేల కలఁగు నీతివిలాసా!. 124

క. తనమదిఁ బుట్టినకోపము
తనుఁ జెఱుపునె యెదిరివారిఁ దాఁ జెఱుపునె పు
ట్టినయి ల్లుండఁగ ననలము
మును చెఱుచునె యితరసదనములఁ ద్రిపురారీ!. 125

క. కోపంబు పాపహేతువు
కోపము దుర్గతికి నూఁత కోపమె పగవాఁ
డేపారఁగ భక్తునకుం
గోపముఁ బరిమార్చు భక్తి గుణికి మహత్తా!. 126

క. లేకుండును గోపం బథ
వా కలిగినఁ బూరిచిచ్చువడువున నాటుం
గా కెగయునె సద్భక్తుని
యాకోపము శమము [1]పొరుగ; యతిశాంతాత్మా!. 127

క. కోపంబు పెరిఁగి శాంతత
రూపణఁచుం గర్మ; కొక్కరూపు పగు నది ధ
ర్మాపాదికి; నతిశాంతత
కోపముఁ బరిమార్చు భక్తి గుణికి మహత్మా!. 128

క. చెనయుశివద్రోహులయెడఁ
దనుధర్మము లెడలఁ దక్కఁ దయయును శాంత
త్వనిరూఢియు [2]శృంగారిలు
ననయము భక్తులకు గురుపదాంబుజభృంగా!. 129

---

1. పొరుగు. 2. శృంగారము.

క. అలుగు నక్కుఁడు భక్తున
కలుగం డలిగినను నతని యవగుణముల ప
ట్లలుగు రజకుండు చీరల
కలుగక మాలిన్య మెడల నలిగినభంగిన్. 130

క. నిండి మనంబునఁ గోపం
బుండిన నెడ గలదె భక్తి కుండఁగ, గరిసెఁ
నిండి తవు డుండునెడఁ బుల
కండమునకుఁ గలదె చో టఖండితచరితా!. 131

క. ఎఱుక మది లేక యున్నను
నెఱుకలు పెక్కైన నెఱుక యెఱుఁగక యున్నన్
గుఱి నెఱు కెఱుఁగనిక్రియ మై
యెఱపుల నెఱపినను భక్తి యెఱఁగూడు నొకో ! 132

క. లేలియుటయె యెఱుక; కోర్కులు
పోలియుటయే సుఖము; సుకృతబుద్ధియె గతి; దా
వలచుట పరముం బాయక
తలఁచుటయె; సమాధి పరమతత్త్వం బనఘా !. 133

క. చేయుటయె భక్తి; లోకుల
బాయుటయె పథంబు; తనయుపాధికి మదిలో
రోయుటయె విరక్తి; యుపా
దేయం బెఱుఁగుటయె యాత్మదృష్టి తలంపన్. 134

క. ఇట్టిది మతి యిం గతి
యిట్టిది నాన యిట్టిది యిది తా

నెట్టినఁ గాని కా దని
మట్టి విచారింపక తుది ముట్టునె చేపుమా. 135

క. కొలుచుటయె భక్తి; భక్తికిఁ
దలఁకమియె వ్రతంబు; వ్రతముఁ దవులుటయే ని
శ్చలకృప; శివునిశ్చలకృప
గలుగుట యది ముక్తిపథము కరుణాభరణా!. 136

క. హృదయతపఃఫలసిద్ధియు
విద్యానుష్ఠానదానవివిధవ్రతసం
పద్యుక్తికి శివభక్తుని
యుద్యోగమె తీర్థయాత్రయును సత్పాత్రా!. 137

క. అర్థార్థము వ్యవసాయం
బర్థము జంగమహితార్థ, మదియును సద్భ
క్త్యర్థము, సద్భక్తియు ము
క్త్యర్థం, బటు గాన వలయు వ్యవసాయ మిలన్. 138

క. కలనాఁడె ధనము, ప్రాయము
గలనాఁడె జవంబు, బలము గలనాఁడె విని
శ్చలమతియు గతియుఁ దనకుం
గలనాఁడె భజింపవలయుఁ గరుణానిలయున్. 139

క. అర్థము ప్రాణమునకుఁ దగు
నర్థిగ నని కూర్తు రర్థ మయ్యర్థము తా
వ్యర్థం బై చెడకుండు స
మర్థుం డెవ్వండు గాని మహిఁ ద్రిపురారీ!. 140

క. అర్థం బర్థము శివభ
క్త్యర్థం బై సమసెనేని; యటు గా

య్యీఁ మనియు ని
ర్థక మసియును నెఱుంగు మటు త్రిపురారీ!. 141

క. పడయుదుర్థం బర్థము
పడసియుఁ దమశ క్తి మెఱసి భక్తహితార్థం
బొడఁగూర్తురు సద్భక్తులు
విడువరు వ్యవసాయములు భువిం ద్రిపురారీ!. 142

క. [1]వలయుం గృషివాణిజ్యకు
శలవిద్యావర్తనములు [2]సలుపఁగ సద్భ
క్తుల కర్థం బొర్జింపఁగ
నిల భక్తార్థంబె కాన యెలమి మహాత్మా!. 143

క. కాయక్లేశముఖంబున
న్యాయంబునఁ బడయవలయు నర్థము సమయం
జేయునది భక్తులకు న
న్యాయవివర్జితచరిత్ర నారయపుత్రా! 144

క. ఎన్నిముఖంబుల నర్థముఁ
బన్నుగఁ బడసియును ధారు పడసితి మన ర
త్నోన్నతిఁ గుడువరు ముడువరు
[3]చెన్నటిపనులకు వ్యయంబు సేయరు భక్తుల్. 145

క. చేయునెడ భక్తిపరులకు
న్యాయార్జిత మైనయట్టియవకానికి న
న్యాయార్జిత మగుమాడలు
వేయును సరి గావు భక్తివిధిఁ ద్రిపురారీ! 146

---

1. వలయు 2. సలుపుచు. 3. చెన్నటు నన్ను.

వణిజకు.

క. వచ్చునెడ లింగవశ మను,
నిచ్చునెడ్ల భక్తు లెల్ల నీశుం డను, ము
న్నిచ్చియు నిచ్చినయెడఁ దా
నిచ్చితి ననఁ డచలభక్తుఁ డిలఁ ద్రిపురారీ! 147

క. అడుగమి నిచ్చుట యుత్తమ;
మడిగినయెడ నీఁగి యెన్న నగు మధ్యమ; మ
ట్లడిగిన మెయ్యొఅపులఁ దా
నిడుటయె యధమంబు భక్తియెడఁ ద్రిపురారీ! 148

క. భక్తుని భక్తుం డడిగిన
భక్తునకుఁ భక్తి సేయఁ బొటిల్లు నయో
దుష్కృతి నటు గాక యుండిన
భక్తుం డనవలదు దుఃఖపాశవినాశా! 149

క. నిపుణగుణి "యర్థిదోషం
[1]నపశ్యతి" యనఁగ వినును మనం బలరార్చ
త్రిపురారిభక్తుఁ డడఁగుట
త్రిపురాంతకుఁ డడిగినట్లు తెల్లం బగుటన్. 150

ఉ. లింగము మూర్తి యంచు [2]మఱి లింగము నే మని పూజ
సేయుఁ? దా,లింగము మూర్తి యంచు [3]మఱి లింగము
నెక్కడ నెట్లు కొల్చు? ము,న్నంగము లేదు సత్క్రియకు
నంగము లేక భజింపరాదు లిం,గాంగవినిశ్చయం బెఱుఁగ
నన్యుల శక్యమె? లింగసంచితా! 151

---

1. నపశ్యంత యనర్థ వలదు మనం — 2. మఱి. 3. మఱి.

ఉ. అం దృశ్యముల[1]కా శ్రయుఁ డయ్యును గానరానిస
న్మంగళలక్ష్మూర్తి నసమానజగత్త్రయచక్రవర్తి ను
త్తుంగవిశాలకీర్తి నవధూతవినమ్రజనార్తి నాత్మలో [నే?
సాంగము గాఁగ సద్గురు[2]కృపాఢ్యతఁ గా కెటుగంగ వచ్చు

చ. అవిరళభక్తియుక్తి ననయంబును భక్తుఁడు దా నొనర్చురా
జవదుపచారభావనల సత్క్రియ లెల్లను లింగమూర్తియం
దవయవముల్ దలంచు తలఁ పట్టులఁ దోఁచగ భక్తవత్సలుం
డవుట నిజంబు గావున దయామతి మున్నుగఁ జేయు సత్క్రి
యల్. 153

క. భావింపఁగ సద్భక్తుని
భావం బెట్లట్ల తోఁచుఁ బరమేశుఁడు "య
ద్భావం త ద్భవతి" యని క
[4]దా వినఁబడు శ్రుతులలో నుదాచరిత్రా! 154

క. పంబినభక్షితి త్రివి
ధం బగు నది యెట్టు లనినఁ దా శుద్ధము మి
శ్రంబును సంకీర్ణంబు న
నం బరఁగి లసచ్చరిత్ర నాచయపుత్రా! 155

మ. అమరం గేవలభక్తియుక్తియుఁ దదీయధ్యానముఁ శుద్ధభ
క్తి; మనంబార సదాశివార్చనము మూర్తిధ్యానముఁ మిశ్రభ
క్తి; ముదం బీశ్వరచింతనంబు మును ప్రీతిం గొల్చు సంకీర్ణభ
క్తి; మహోత్తా యన శుద్ధభక్తిపద ముత్కృష్టంబు దా నెమ్మె
యిన్. 156

---

1. కాశ్రయనీ[illegible]ము గానివాని. 2. కృపాఢ్యుఁడు. 3. ఱార. 4. దే వినఁబడు శ్రుతుల[illegible]నా!

చ. అనయముఁ బంచవింశతిమహావరమూర్తులఁ దుల్క
దనరినమూర్తి మూర్తిఘనతత్త్వసదాశివపంచకంబుల్క
[1]జననుత! నూఱుకోట్లయుగసంఖ్యలు గొల్చిన నొందుతత్ఫలం
బనుపమలింగమూర్తి నిమిషార్ధము గొల్చినఁ బొందు సమ్మతిన్.

శా. దానానేకమహాతపోనిచయసద్ధర్మాఘతీర్థాఖిల
స్నానస్తోమజపవ్రతప్రణుతయజ్ఞవ్రాతమంత్రోక్తని
ర్వాణస్థానవితానముల్ సలుపపుణ్యం బంతయుఁ గూడ నా
రాణానాథాస్రులఁబూన్చుపుష్పజసహస్రాంశంబునుంబోలునే?

సీ. స్ఖలితుండు తొల్లి యుచ్ఛిష్టప్రదేశని
పతితపుష్పము శివార్పితము గాఁగఁ
దలఁచినంతనె చేసి మలహారుం డతనికిఁ
ద్రిదశత్వమును బ్రసాదించె ననఁగ
వాంఛఁ "గించిద్దళం వా చులుకోదకం
వా" యనఁ బరమత త్త్వప్రలీన
చింత "దేవేంద్రలక్ష్మీపదం తే దదా
సి" యన నింద్రత్వంబు శివునియ్యావి

గీ. అదియు నరిదియే నిరంతరసితిఁ దదీ
యార్చనావిధేయు లైనభక్త
తతికి సీశ్వరుండు త న్నిచ్చుట యరిది
యే తలంపఁగా మహితయశస్క!

159

క. స్వర్గసుఖార్థులకును నప
వర్గసుఖార్థులకుఁ గోర్కె వాఁకక సలుపన్

---

1. జు నొక.

భర్గనివేఁ జప్పని
ర్గళఫలరాశిలోని యల్పమె చాలున్. 160

క. ఫలమునకుఁ గొల్చువారికి
ఫల ముపభోగాంత మనఁగ ఫలవిరహితు లై
కొలిచినవారికిఁ దథ్యము
సలలితనిశ్రేయసుఖము శంభుం డొసఁగున్. 161

క. మోక్షార్థులకుం జక్కన
మోక్షము తెరు వితరసుఖసమోహార్థులకున్
వీక్షింప మఱొక తెరు వగుఁ
ద్రక్షార్చనఫలము ముక్తి [1]దప్ప వదెట్లున్. 162

క. కాన యఖిలాల్పభోగవి
తానము లగుచిక్కులందుఁ దగులక సచ్ఛ
క్తానీక మర్థిఁ గొలుచుట
మానితమోక్షార్థవిమలమతిఁ ద్రిపురారీ! 163

సీ. సద్గురుకరుణాలసత్పుట్టభద్రుఁ డ
సిరరాజ్యవైభవస్థితికిఁ జనునె
నిత్యప్రసాదవినిర్మలామృతభోగి
స్వర్గోపభోగానుషక్తుఁ డగునె
విస్ఫారభక్తిసంవిత్సుఖార్ణవమగ్నుఁ
డితరసుఖశ్రేణి కిచ్చగిలునె
ప్రథితలింగప్రాణమథనజీవన్ముక్తుఁ
డంగావసానమోక్షార్థి యగునె

---

1. దప్పఁద

ఆ. సత్క్రియానుకూల సారానుభవలోల
భక్తజనహితార్థ [1]భవ్యతీర్థ
[2]పరమసౌఖ్యలోల పరమానురాగసం
సారదుఃఖనాశ ! సత్కవీశ ! 164

శా. ఆలస్యంబు మనోవికల్పమును నాత్మాద్వైతముల్ సత్క్రియా
కాలాతిక్రమముల్ జడత్వము నహంకారంబు సంసారలీ
లాలోలత్వము సంచలత్వము దురాలాపంబులుం గూడునే
[3]త్రైలింగార్చన సేయుభక్తునకు నుద్యద్భక్తచింతామణీ! 165

శా. ప్రాలుఁ ప్రాలు శివార్చనాపరవశవ్యాప్తిఁ బ్రమో
దంబునఁ, గ్రాలుఁ గ్రాలు నహర్నిశంబు శివలింగధ్యాన
సంపన్నఁడై, సోలుఁ సోలు నపారసారవివిధస్తోత్రప్రలా
పంబులఁ, దేలుఁ దేలు మహానుభావసుఖవార్ధిం భక్తుఁ
డుద్యద్గుణా ! 166

ఉ. ఏపున శుద్ధభక్తికతి నేర్పొఱ నూల్కొన నేకలింగని
ష్ఠాపరయుక్తి నివ్వటిల సజ్జనభావము పొంగలింప ను
ద్దీపితతత్త్వదృష్టి[4]మతిఁ దేజ మెలర్పఁగ సచ్చరిత్రయం
దోపి వెలుంగుభక్తుఁడు మహోన్నతి నుండు జగజ్జనాశ్రయా!

ఉ. వేళ లెఱింగి సత్క్రియలు వెల్లిగొనంగ మనంబు ప్రీతికిఁ
[5]మేళన మిచ్చి యచ్చుపడ మేన సముత్పులకాలి పర్వఁగాఁ
జాలఁగ నేత్రవారిఁ దనసంస్తితవక్త్రము ముంచి యొత్తఁ బూ
జాలసనంబున న్నెగడు సజ్జనభక్తుఁడు సత్క్రియాశ్రయా !

---

1. పరమయోగ. 2. భవ్యసౌఖ్యయోగ ². త్రా. 4. మది దేశ.
5. మేళము లిచ్చి.

చ. హరి నిల్పి నవయంబును బూజలు సల్పి సల్పి శం
కరు మును చూచి చూచి తమకంబు దలిర్పఁగ నేచి యేచి యీ
శ్వరునుతి చేసి చేసి స్వవశస్థితిచేష్టలఁ బాసి పాసి త
త్పరవశభావ మంది చనుభక్తుఁడు లింగముఁ బొందు సమ్మతిన్.

ఉ. చెక్కొలయించు సత్క్రియలచేత మనం బెడ సొచ్చియోడఁగా
సన్నుతిఁ జేయు శబ్దముల సమ్మతి గద్గదకంత మాగఁగా
గన్నిడి చూచుచూపుల సుఖస్ఫురితాత్మలవారి పర్వఁగా
మిన్నక యుండ భక్తుఁడు సమేళన మొందఁగ లింగలీనుఁ డై.

క. భృత్యాచారమె భక్తియు
భృత్యాచారంబె ముక్తిపెంపును సొంపుల్
భృత్యాచారము సరియే
నిత్యాహంకారఘోరనియమవ్రతములో ? 171

క. తను భక్తిపారవశ్యం
బున మఱవక తా శివైక్యమును గల్గునె? యెం
దును "మమ మాతా వంధ్యా"
యనుబాసలు పోసఁగునే? మహానందాత్మా ! 172

క. తాను శివైకుఁడ యేనిఁక
దా నైతి ననంగఁ బల్కఁ దగునే యహహా
యేనాఁటనైనఁ జచ్చియుఁ
బీనుఁగు నని పలుకునట్టిపీనుఁగు గలదే? 173

క. ప్రస్తుతకీర్తి! "గామో
నాస్తి కుత కునిన యాస్మృతి క్రియ న

ప్రస్తుతము భక్తి వెలిగా
[1]న్యస్తవ్యస్తులకు మును శివైక్యము గలదే? 174.

క. గతిమతి చైతన్యక్రియ
లతిశయ మై తనకుఁ గలు [2]నంత కనర
సితిఁ బూజాతిక్రమస
మ్మతుఁ డై వర్తింపఁదగునె మఱి భక్తునకున్? 175

చ. అవసరమందుఁ బుష్ప మొకటైనను బత్తిరి యైన మున్నసం
భవ మగునేని నీశునకు భక్తి ప్రధానము గావునఁ మహో
త్సవగతిదృష్టి పూజయును సంస్మరణంబును భావశుద్ధియుం
దవిలి యొనర్చునేనియును దప్పక చేసినవాఁడె కాఁదగున్.

క. నిర్భయులకు నిష్క్రియులకు
దౌర్భాగ్యైశ్వర్యులకు వృథావాదులకుఁ
దుర్భావకులకుఁ దా నపు
నర్భవసుఖకాశి గలదె? నాఁకయపుత్రా!. 177

క. ఆకయ నద్వైతాహం
కారం బని ఫలము గాఁ కావున నికరం
కారస్థితిగాఁ గొల్చిన
వారికి దొరకదు పునర్భవము త్రిపురారీ!. 178

సీ. ఆకయ 'లింగద్వయం సమాఖ్యాత' మ
నంబడి లింగద్వయంబు వెలయు
నిలఁ జరం చాచర మేవ చ యన జంగ
మము లింగ మన నందు మహాశుభ్ర

---

1. వ్యస్తలమున్. 2. నంతకు సార్థ లమున్.

దీక్షా ప్రతీతి'సు విఖ్యాత మ
నంగ ప్రతిష్ఠుండు జంగమంబు
[1]అ'ట్లుచరాఁ పార్థి వాదయో' యనఁ బొ'ర్థి
వంబు నయి ప్రతిష్ఠితంబు లింగ

గీ. మట్లు గాన శివుని యపరావతారంబు
జంగమంబు గాన జంగమంబు
లింగ మనఁగ వలయు లింగసంగతగాత్ర !
భవలతాలవిత్ర! పరమపాత్ర!. 179

క. ఈకుల మాకుల మనక ని
రాకులమతి వారికొఱఁత లరయక భక్తా
నీకము శివుఁ డని కొలిచినఁ
జేకొనఁడే వాంచితార్థసిద్ధి! మహాత్మా! 180

సీ. సిద్ధరసస్పర్శఁ జేసియె కాదె త్రా
మ్రంబు శుద్ధము సువర్ణంబు మఱియు
సిద్ధంబుగా శివసిద్ధాంతవేదశా
స్త్రోక్త మగుచు శుద్ధభక్తియుక్తి
తా 'నుమా మాతా పితా రుద్ర యీశ్వరః
కుల మేవ చ' యనియుఁ గలదు గాన
సద్గురుకారుణ్యసంజాతు లెల్ల స
గోత్రు లనక యన్యగోత్రు లనఁగఁ

గీ. దగునె? యొక్కతల్లిదండ్రుల కుద్భవం
బైనప్రజలలో నహీనవంశ్య

---

1. యట యఁ

లెందుఁ గలుగఁ బోదురే శివగోత్ర! స
త్పాత్ర! భక్తిసూత్రపథచరిత్ర!. 181

క. శివగర్భులు శివజన్ములు
శివగోత్రులు శివకులజులు శివవిజ్ఞానుల్
శివనాసనధరు లటె యం
దు వేఱకులములను వెదుకుదురె? త్రిపురారీ!. 182

క. భువిలో శివదీక్షితు లగు
శివభక్తులపూర్వజాతిఁ జింతించుట రౌ
రవనరకభాజనం బౌ
శివుఁ బాషాణంబు గాఁగఁ జింతించు క్రియన్. 183

క. నికముగ 'మద్భక్తా విగ
తకల్మషా' యనిన శివునితద్వచనము న
స్మక భక్తుల దుర్గుణములు
ప్రకటించినవాఁడె కాఁడె పాతకుఁ డుర్విన్? 184

క. శివలాంఛనసంహితుఁడును
భువి మానవుఁడే యగణ్యపుణ్యుఁ డతనియం
[2]దవగుణము గలదె యేయెడ
ల వెదక వారాశిలోఁ గలంకము గలదే!. 185

శా. వీక్షింపంగ శరీరధారులె భవావిర్భూతులే యీషణా
పేక్షాక్రాంతులె యన్యభోగవిషయప్రేతాత్మలే [3]పూర్వక

---

1. కలుషా. 2. దవగుణములు గలుగునె యొయిల వెలయగ నీర్రాశి లో నలంతయు గలదే. 3. పూజ్య.

ర్మతఁ కే యధర్మమతులే రాగాదిదోషాఢ్యులే
సాక్షాద్రుద్రులు గాక కేవలులె భాస్వద్భక్తు లుద్యద్గుణా!

మ. ధర జన్మించినభక్తు లెన్న జనులే? ధాత్రీతలావిష్కృతా
చరలీలం జనులింగమూర్తు లవి పాషాణంబులే? వారు దా
నరచర్మావృతు లైన నేమి నరులే నానావిచిత్రాదివి
స్తరవస్త్రావృతు లైనమానవులు తద్వర్ణాంగులే? ధీనిధీ! 187

చ. నిరవయవాదిమూర్తికి ననిర్వచనీయవిశాలకీర్తికిం
బరమపదప్రవర్తికి నపారజగత్పరిపూర్తికిన్ సదా
వరదున కర్థిమై నవయవప్రకరాదులు దార యై మహిం
బరఁగుమహాచరిత్రు లగుభక్తులు భక్తిగుణాఢ్యు లల్పులే?

చ. హరునకు నాశ్రయంబును గుణాగుణమూర్తికి నాత్మయుం
బరా, పరునకు దేహ మీశునకుఁ బ్రాణము శంభునకున్
జవంబు శం,కరునకు సీమ యాగరళకంఠున కాభరణంబు
నిర్జిత, స్మరుసుఖలీల నాఁ బరఁగుసజ్జనభక్తిగుణాఢ్యు లల్పులే?

ఉ. మి న్నెట యందు[1]కొన్గలరె? మేనితనర్పది పెద్ద యంచుఁ దా
రెన్నుదు రెల్లలోకముల [2]నిట్టివి మిన్నుల నంతకోట్లకున్
మిన్నగుచున్న మిన్నయట మిన్నుకు మిన్నును మిన్ను దాటున
త్యున్నతి నున్నలింగముసమున్నతి నంటినభక్తు లల్పులే?

చ. మొదలున కెల్ల మున్మొదలు ముప్పదియాఱును [3]మించి నడ్మి కిం
పొదవఁగఁ దాన నట్టనడు మొప్పుసమున్నతి నుల్లసిల్లి య
త్తుదికిని దాన తుట్టతుదిఁ దోఁచి వెలింగెడుదివ్యలింగమున్
ముదమునఁ బట్టియాడెడువినోదమహిష్ఠులు భక్తు లల్పులే?

---

1. కొనఁగన- ... 3. మించి.

ఉ. దుష్టభవప్రకీర్ణ[1]మలదూరులు ధీరులు నాది
త్కృష్టశివాగమవ్రతచరిత్రులు పాత్రులు శుద్ధభ క్తి[2]సం
పుష్టమహోత్సవోల్లసనభోగులు యోగులు తత్త్వసన్మనో
దిష్టశివార్చనాశ్రయవిధిజ్ఞులు తద్జ్ఞులు భక్తు లల్పులే? 192

మహాస్రగ్ధర:—

అవినాశుల్ సంయమీశుల్ వ్యపగతవిషయాహ్లాదు లుదర్శ
త్ప్రిమోదుల్, ధ్రువకీర్తుల్ శాంతమూర్తుల్ దురితాపహరణ
సద్బుద్ధులాజ్ఞాసమృద్ధుల్, భవదూరుల్ నిర్వికారుల్ ప్రణుత
గుణమహాపాత్రు లానందగాత్రుల్, శివభక్తుల్ తత్త్వ
యుక్తుల్ చిరతరసుమనస్సిద్ధు లాత్మప్రబుద్ధుల్. 193

త్రిభంగి:—

గురుమతసహితులు, దురితవిరహితులు
సురుచిరసజ్జనవర్తుల్, ధ్రువకీర్తుల్, శాంతసుమూర్తుల్
పరిహృతవిక్రతులు, నిరవధిసుకృతులు
మరణపునర్భవదూరుల్, సువిచారుల్, భక్తివిచారుల్
పరవశహృదయులు, నిరుపమసదయులు
పరసమయ[4]ప్రవిఘాలుర్ గుణశాలుర్ దానసుశీలుర్
పరహితచరితులు, వరగుణభరితులు
పరమపరాత్మసుభక్తుల్, శివభక్తుల్, శాంతనియుక్తుల్. 194

క. అవిరళదాననియుక్తులు
భవదుఃఖవితానపాశబంధవిముక్తుల్

---

1. ఘన. 2. సంస్పష్ట. 3. హారత్రగ 4. నిపాలుల్.

శివభక్తులు
సవిశేషాభష్టఫలదసద్గురుభక్తుల్. 195

క. చిరతరకృపాసముద్రులు
కరుణాభరణాన్వితులు విగతదారిద్ర్యుల్
నిరవధికలియుగరుద్రులు
హరచరణారాధకులు నిరంతరభద్రుల్. 196

క్రౌంచపదవృత్తము:—

భక్తివినీతుల్ యుక్తిసమేతుల్ భవభయవిగళితపశుగుణ
పూతుల్, వ్యక్తసుబుద్ధుల్ శక్తిసమృద్ధుల్ వ్యపగతకుల
చయవరసుఖసిద్ధుల్, సూక్తిరసజ్ఞుల్ భక్తివిధిజ్ఞుల్ సురుచిర
శుభకరసుకృతమనోజ్ఞుల్, భుక్తివిరక్తుల్ ముక్తినియుక్తుల్
పురహరభక్తుల్ బుధవినుతమతుల్. 197

మాలినీవృత్తము:—

సకలజనవరేణ్యుల్ శాశ్వతాగణ్యపుణ్యుల్
నికృతదురితవర్తుల్ నిర్మలానందమూర్తుల్
వికృతరహితవేషుల్ వేదవేదాంతభాషుల్
ప్రకటితసుమనస్కుల్ భక్తులుద్యద్యశస్కుల్. 198

వనమయూరవృత్తము:—

ధీరులు పరాపరవిధేయులసహాయుల్
శూరులు మనోగమనశుద్ధులు ప్రబుద్ధుల్
వీరులు మహోద్ధతవివేకులతిలోకుల్
శూరులు శ్రుతిస్ఫురితసూక్తులిల భక్తుల్. 199

---

1. నిపతిత.

మానినీవృత్తము:—

లింగగభీరులు లింగవిచారులు లింగవిహారులు లింగమతుల్
లింగవిధానులు లింగసమానులు లింగవిలీనులు లింగమయుల్
లింగసుశీలురు లింగవిలోలురు లింగకృపాళురు లింగరతుల్
లింగసదుక్తులు లింగనిషిక్తులు లింగసుభక్తులు లింగనిధీ! 200

సీ. లింగసంజాతులు లింగవిఖ్యాతులు
లింగసదర్థులు లింగముఖులు
లింగాభిమానులు లింగావధానులు
లింగవిజ్ఞానులు లింగ[1]సఖులు
లింగప్రమోదులు లింగవినోదులు
లింగాత్మవాదులు లింగసములు
లింగసత్కీర్తిణులు లింగధురీణులు
లింగనిర్వాణులు లింగసుఖులు

గీ. లింగయోగ్యు లధికలింగసౌభాగ్యులు
లింగభక్తిపరులు లింగధరులు
లింగలీయు లాత్మలింగవిధేయులు
లింగతత్త్వమతులు లింగ[2]రతులు. 201

సీ. అవ్యయు లనుపము లవినిమేధులు [3]ధీరు
లఘుటితఘటితు లార్యైకసుతులు
సుభగులు సుగుణులు సుమతులు సుజనులు
సుప్రసన్నాత్ములు శుద్ధమతులు
దివ్యులు భవ్యులు త్రిభువనారాధ్యులు
త్రిగుణవిదూరులు త్రిమలహరులు

---

1. సుఖులు. 2. తతులు. 3. భువి.

నణ్ సుణ్ణైశ్వర్యసంపన్ను
లజరామరులు విభవాధ్యు లాత్మ
గీ. చరులు వితతసర్వసంగపరిత్యాగ
చరితు లప్రతిములు స్వచ్ఛు లుభయ
కర్మవిరహితులు జగత్పావనులు కాల
కాలు లభవుభక్తగణము లనఘు! 202

చ. అతులితశాంతచిత్తు లమలాత్మకు లాతతధర్మసంయమ
వ్రతు లకలంకచిత్తు లనివారిత కర్ములు దీనరక్షు లం
చితగురుభక్తియుక్తులు వశీకృతశుద్ధమనస్కు లుద్భవ
స్థితిలయ[2]కార్యకర్తలు విచిత్రచరిత్రులు భక్తు లల్పులే? 203

ఉ. లోకమునందుఁ బుట్టియును లోకవిరుద్ధు లనంతజీవన
వ్యాకులచిత్తు లయ్య నధనార్థు లనారతధర్మసత్క్రియా
నీకసమేతు లయ్య ఫలనిష్పృయు లంగవిధేయు లయ్య దూ
రీకృతదుర్మదేంద్రియచరిత్రులు జాణలు భక్తు లల్పులే?. 204

మ. [1]అరుదా స్థావరలింగమూర్తు లిలఁ దారాదానదానస్థితి
నరులం దమ్ము భజించువారలను బుణ్యప్రాప్తులం జేయుట
ట్లరుదే జంగమలింగమూర్తు లిలఁ దారాదానదానక్రియే
తరు లై మర్త్యులు దమ్ముఁ జూడఁగనుమాత్రఁ స్తుతిం బొం
దింపఁగన్. 205

మ. అనపేక్షావిధి నైన భక్తులను దా రల్లంతటం గాంచు మా
త్రన గమ్యాగమనోత్కటప్రకటహత్యాపాతకానేకకో
ట్లు నివృత్తం బగు నన్న సంస్పృహగుణాటోపంబునఁ [ఘ్యమే?
స్వాగతాసన పాదాద్యు లొనర్చువారికిఁ బునర్జన్మంబు దా ల్లా

1. కావ్ లం. 2. కాల. 3. అరుదే. 4. భాగ్యా.

ఉ. నెయ్య మెలర్ప జంగమము నిక్కము లింగ మంచ బిల్చి
యో,జియ్య పనేమి? దేవ యని శీఘ్రమె పొయియు నాన
తిచ్చి మా,యయ్య మహాప్రసాద మని [1]యర్చన చేసియుఁ
బ్రీతి సల్పు మా,యయ్యలు దారె కారె చరితార్థులు భక్త
హితాకారకారణా!. 207

భక్తభావక్రియార్చనావిధి

సీ. సాష్టాంగుఁ డై మ్రొక్క నానందజనితాశ్రు
సమితియె పాదమజ్జనము గాఁగ
నలరుచు నాపోవ కందంద వీక్షించు
దృష్టులు పూజ లై తేజరిల్ల
సముచిత మొనరించు సత్క్రియాభ్యుదితవా
సన తాన ధూపవాసన వహింపఁ
జెలఁగుచుఁ బ్రస్తుతి సేయుహృదార్థవా
క్ప్రణుతులు నీరాజసమహిమ వెలుఁగ

గీ. విగతలోకుఁ డై నివేదించునభిమతా
ర్థములె యిచ్చునోగివములు గాఁగ
సహజభక్తిపరుఁడు జంగమలింగపూ
జనము సేయ నేర్చు సంతతంబు. 208

చ. అలయక యెగ్గు లాడ కపహాస్యము సేయక నేత కెమ్మెయిఁ
జొలయక నీవు దా ననక సుంకరిమాటల నింపు లాడ కి
మ్ములఁ జన కర్థి దింపక ప్రమోద మణంపక గర్వ గాక మా
న్మలయక యుండఁగా వలదె మానుగ జంగమభక్తుఁ డేని
యున్. 209

---

1. యచ్చుగ.

ఉ. పొ[illegible], రిత్త వెడపొల్లులు పూనక కార్య మెయ్యెడ
[1]గ్రుచ్చు దలంప కేమియును గోరక యెల్లెడ లోభి గాక ము
న్నిచ్చియు నిప్పు డిత్తు నన కిబ్బడివాదము లేక యెమ్మెయిన్
సచ్చరితుండు గావలదె సజ్జనభక్తుడు జంగమాశ్రితా!. 210

చ. మనము మనంబులోఁ గలిసి మాటలు మాటలు సొచ్చి యర్థ
ముం, దనరఁ దదర్థ మై సమసి తథ్యముగాఁ దను వెన్ని
భంగులఁ, దనువున కొడ్డి వారిప్రమదంబును వారలదుఃఖ
వృత్తియుం,దనయవి గాఁ దలంచు మదిఁ దప్పక జంగమభక్తుఁ
డేనియున్. 211

క. క్రియగొన భక్తుం డై బం
టయి బొనిస యై నిజాప్తుఁ డై యెన్నఁగఁ బెం
టయి తుడువఁగఁ జీపురుఁ దా
నయి జంగమభక్తి సేయునతఁ డీశుఁ డిలన్. 212

క. ఉపజీవికత్వమతియును
జపలత్వము నాస్తికతయు సందేహంబుం
గపటంబుఁ గంటకంబును
నుపమింపఁగ సహజభక్తియుక్తికిఁ గలదే?. 213

క. నయమును బ్రియమును నధికవి
నయమును బాయనిభయంబు నమ్మికయును ని
ర్ణయమును నిర్వంచకతయుఁ
గ్రియగొనఁగా సహజభక్తికిని హేతు వగున్. 214

---

1. గుచ్చు. ౯ ౪.

క. పిలిచినఁ బని [1]యే మనకయుఁ
దలఁచినతలఁ పెఱిఁగి వారి[2]తలఁ పడుగమియుఁ
[3]గెలు పిచ్చి కీడు వడుటయుఁ
గలుగుట యది శుద్ధభ క్తిగతి త్రిపురారీ!. 215

సర్వతఃప్రాసనీసము:—

మృడుభక్తు లేతేరఁ బొడగని యైనను
బొడఁగానరానట్లు పెడమొగంబు
[4]నిడి తలవంచి యున్నెడ డాయవచ్చిన
[5]కడగంటఁ గని యున్న [6]యెడన యుండి
వెడమ్రొక్కు మ్రొక్కి యక్కడఁ జూచుచును గొంత
వడికిఁ గూర్చుండనె యెడము లేదు
తడవయ్య వచ్చి యొక్కడఁ బోయెదరొ యంచు
నుడువరి [7]యో వారిఁ గడపి యుచిత

గీ. మెడపి శివునిఁ గొల్వఁ గడఁగెద ననిఁ జాలిఁ
బడుట చేతివాని విడిచి కాలఁ
బడినవాని కాసపడినట్లు త్రిపురారి!
జడుని కేల భక్తిగడన దొరకు. 216

సీ. ఉడురాజధరభక్తు లెడదవ్వులను రాఁగఁ
బొడగని బిట్టుల్కిపడి సుఖాశ్రు
లెడతెగ కందంవఁ గడకన్నులను జూఁడఁ
గడుసంభ్రమమునఁ గాల్దొడర నెదురు

---

1. యే మగుటయుఁ. 2. తలఁ పెఱిఁగి మియుఁ. 3. గెలిపించి విడువఁ బడుటయుఁ. 4. నిడి వంచియున్నెడనెరి. 5. ' 6. యడర. 7. యడర.

నడఁ లపైఁ బడి తోడుకొని వచ్చి
ఁ ఁవుగా నాసనం బిడుచు నునిచి
యడుగులు గడిగి యప్పుడు తగుసత్క్రియ
లొడఁగూర్చి చిత్తంబుకడ యెఱింగి
గీ. తొడరి యిషగోష్ఠియెడ మనం బలరించి
యడుగ కర్థిఁ దన్ను నిడుచు భక్తిఁ
బడయఁగాదు గాక మృదుచేతఁ ద్రిపురారి!
కడఁక నభిమతములు వడయు టరుదె? 217

శా. విన్నం జాలుఁ దలంపు దీటుకొన సద్విద్యుక్తులఁ భక్తులం
గన్నం జాలు నమస్కరించుచు సమగ్రప్రీతిమైఁ బక్కమై
యున్నంజాలు మనంబులోఁ గలిసి యింకొండేమి మీవాఁడనే
నన్నంజాలు గృతార్థుఁడై చను ఖలుం డైనఁ సముద్యద్గుణా!

చ. మలహారుభక్తుఁ డున్ననిజమందిర మారజతాద్రి లీలమై
నిలుచుపథంబు సత్పథము నిక్కము తొక్కినచోట్లు తీర్థముల్
పలికినపల్కు లన్నియును బ్రాతిగ నన్నిగమోక్తివాక్యముల్
తలఁచుతలంపు సూక్ష్మశివతత్త్వము భక్తజనాంభ్రిశేఖరా!

సీ. అసమాక్షభక్తుల నలవోకఁ జూచిన
శంకించుఁ గర్మముల్ సక్కఁ జూడ
సోమాంకభక్తులతో మాటలాడిన
స్రుక్కుఁ గాలుఁడు వారిదిక్కుఁ జూడ
మారారిభక్తులఁ జేరి వర్తించిన
ఘోరస్థ ఁ చేర వెఱచు

శంభుభక్తులపాదజలములు ద్రావిన
తల్లిచన్నులపాలు ద్రావఁ దప్పు
గీ. హరగణప్రసాద మర్థి భోగించిన
నితరభోగవాంఛవితతి యాఁటు
ప్రాణలింగమథనభవ్యజీవన్ముక్తి
కెనయు వేఱుము క్తి గనఁగఁ గలదె? 220

ఉ. జంగమభక్తిలింగపరిచర్యల మీఱుట యుత్తమంబు త
జ్జంగమలింగపూజ లది సామ్యము [2]సల్పుట మధ్యమంబుమీ
జంగమలింగపూజయెడ సల్పుచు లింగముఁ గొల్చుచున్కి యొ
న్నంగఁ గనిష్ఠ మాట శరణప్రతిపత్తినొ ముఖ్య మెమ్మెయిన్.

క. లింగాభ్యర్చన లింగము
నంగమునకు, జంగమార్చనం బది మదిఁ దా
లింగంబు ప్రాణము నకు న
భంగుర మగుభక్తిచేత భక్తినిధానా! 222

క. జంగమపరాఙ్ముఖుం డై
లింగార్చన సేయునతని లీల [3]దలంపఁ
వెంగలి యై శివమునకును
శృంగారము [4]సేయునట్లు శివభక్తినిధీ! 223

క. అవిరళగురుకారుణ్య
ప్రవిమలశుద్ధప్రసాదపరిపూర్ణానం

---

1. జనయం జీవన్ముక్తి కెనయంఁ గలదె. 2. సల్పక. 3. దలిర్పఁ.
4. జేసి.

దవివరి ంగమ
సవిశేషార్చన మ దెట్లు సమకూరు మదిన్? 224

ఇష్టలింగార్పణవిధి

సీ. వినియెడుశబ్దంబు కనియెడురూపు మూ
ర్కొనుసౌరభంబు గైకొనురసంబు
ముట్టెడువస్తువుల్ మెట్టెడుతావు చే
పట్టుధనంబు పై బెట్టుమనము
కట్టెడువస్త్రముల్ పట్టెడుశస్త్రముల్
పెట్టుభూషణములు దట్టుసుఖము
డాయుసతులగోష్ఠి పూయులేపనములు
పాయువిరోధముల్ సేయుక్రియలు

గీ. వాహనాసనములు వాక్కాయకర్మాంగి
వర్తనములు ప్రాణవల్లభునకు
[1]నవధరింప నిచ్చి యవధరింపఁగఁ గోరు
నతఁడు సావధాని యగుప్రసాది. 225

క. ముట్టఁ డనర్పితవస్తువు
ముట్టక యర్పింపకాదు మునుముట్టకయున్
ముట్టించి వెండి ముట్టెడు
నట్టివిచిత్రప్రసాది యనువే మరయన్. 226

క. ఈవచ్చు నెల్లసుఖములు
భావింపఁగ జాగరతనె భావుకులకు స్వ
ప్నావస్థ నిచ్చి కొనుసౌ
ఖ్యావహుఁ డౌ భక్తిజాణఁ డమలినదేహా! 227

---

1. ననుభవిం- — నుభవింపఁగ నేర్చు.

సీ. ప్రాణేశునకుఁ దన ప్రాణంబు వల్లభి
సన్మనోభావంబు సజ్జపట్టు
చిత్తాగ్ర ముత్తుంగసింహాసనము హృద
యాబ్జమధ్యంబు విహారభూమి
యింద్రియపంచకం బిలుపుట్టులెంకలు
పురుషుఁ డ[1]య్యెడకాఁడు బుద్ధి మంత్రి
పంచవింశతిగుణ ప్రతతులు బంటులు
దేహంబు వరవుడు ధృతియు గతియు

గీ. సజ్జనోపచారసమితియే శృంగార
[2]ముఖనియోగభోగములుగఁ జేసి
యుభయమథనసుఖనియుక్తియే ముక్తిగాఁ
జనుప్రసాది నెట్లు సంస్తుతింప? 228.

చ. వరుని సుబుద్ధిమైఁ దగిలి వల్లభు నాత్మ[3]గుఱించి జీవితే
శ్వరుని మనంబులో నిలిపి స్వామి నొడం[4]బఱిపించి నాథహృ
త్సరసిజమందు నిల్పి విభుసమ్మతి గూర్చి స్వతంత్రలింగముం
జిరమతిఁ బ్రాణసంగతునిఁ జేసి ప్రసాది మథించు[5]చుండుఁదాన్.

క. సర్వద్రవ్యవితానము
శర్వార్పిత మైన యాప్రసాదం బది దాఁ
బూర్వంబుపేరఁ బల్కుట
సర్వాంగద్రోహ మది ప్రసాదం బగునే? 230.

సీ. అంగంబు లే దుత్తమాంగంబు గూడ నా
పాదమస్తకమును బాహ్యసమితి

---

1. య్యెడగర్ర. 2. ముగను నియోగిభో్ ష్యుఁ జేసి. 3. గురించి. 4. బరికించి. 5. చుండుతఁ.

మూట్రిం _టి ముట్టలే దెమ్మెయి
నడుగొ _త్తకున్నట్టు నడచు పథము
వక్త్రంబు నొకఁడు జిహ్వా యొకఁడు గైకొను
రుచులను భోగించు ధృతి నొకండు
దృష్టి వారనిచూపు వృథము సద్భావన
దా లేక వ _ర్తించుఁ దాన చొచ్చి

గీ. కాలియున్న సులుక గగనంబుదీధితి
యింద్రధనువుభాతి యొట్టు లట్లు
పట్టు లేక యాఁడి బైలికి నాశ్రయం
బగు ప్రసాదిమహిమఁ బొగడఁ దరమె? 231

సీ. నడచుచోఁ బ్రాణేశునకు వాహనము, నిల్చు
చో నిఁ, గూర్చుండుచోట గద్దె,
పూజించుచో [1]సజ్జ, భుజియించుచోఁ బాత్ర,
భజియించుచో శుద్ధభ _క్తిభాతి,
మెలఁగెడిచో సంబవ్రులు, పవళించుచోఁ
బాన్పు, నిద్రించుచోఁ బ్రాణపదము,
తలఁచుచోఁ జి _త్తంబు, పలుకుచో నాలుక,
సత్క్రియావ్యా _ప్తిచే జంత్రబొమ్మ,

గీ. అవికలేం _ద్రియానుభవసుఖవ్యా _ప్తిచే
లింగి దాన యై యభంగలీల
సహజలింగమథఃసంతతసుఖసుధా
శరధిమగ్నుఁ డై ప్రసాది యుండు. 232

---

1. సెజ్జ.

సీ. పుట్టియుఁ బుట్టక పుట్టు మహత్త్వంబు
కలిగియుఁ గలుగక కలుగు గుణము
పాసియుఁ బాయక పాయు వివేకంబు
చేసియుఁ జేయక చేయు బెడఁగు
ముట్టియు ముట్టక ముట్టించుఁ జతురత
పొందియుఁ బొందక పొందు సుఖము
తలఁచియుఁ దలఁచక తలఁచెడుఁ దత్త్వంబు
మఱచియు మఱువక మఱచుఁ జదము

గీ. అజ్జ లేనినీడ యన లేనిశబ్దంబు
రెండు లేనిమొదలు నిండియున్న
యఱయుఁ బొరయు లేనియానందనీరధిఁ
దరుచు శరణునెళవు తరమె పొగడ? 233

చతుర్విధకందము

ప్రథమకందము

క. శ్రీరుద్ర నీలగళుఁ ద్రిపు
రారిం గొలువంగ [1]భవభయాదులఁ దెలియున్
దా రుద్రుఁ డైనత్రిపురవి
దారిం దలఁపంగఁ దలఁపు దా నై కలియున్. 234

ద్వితీయకందము

క. కొలువంగ భవభయాదులఁ
దెలియుం దా రుద్రుఁ డైనత్రిపురవిదారిం
దలపంగఁ దలఁపు దా నై
కలియున్ శ్రీరుద్ర నీలగళుఁ ద్రిపురారిన్. 235

---

1. భవభయాదులు పొలియున్.

తృతీయకందము

క. తారుద్రుఁడైనత్రిపురవి
దారిం దలపంగఁ దలఁపు దానై కలియున్
శ్రీరుద్రు నీలగళుఁ ద్రిపు
రారిం గొలువంగ భవభయాదులఁ దెలియున్. 236

చతుర్థకందము

క. తలఁపంగఁ దలఁపు దానై
కలియున్ శ్రీరుద్రు నీలగళుఁ ద్రిపురారిం
గొలువంగ భవభయాదులఁ
దెలియున్ దా రుద్రుఁడైనత్రిపురవిదారిన్. 237

షట్పదవిషయము

సీ. సహజసజ్జనశివాచారనిర్లోభని
యుక్తి జంగమభక్తి భక్తపదము
అంగగుణేతరలింగైకనిష్ఠాప
రత్వంబు మాహేశ్వరస్థలంబు
సతతబాహ్యాంతరార్పితలింగవికచనా
స్వాదనసుఖము ప్రసాదినెలవు
స్వప్రాణలింగలింగప్రాణమథనవి
లీనాంతరము ప్రాణలింగిలీల

ఆ. వె. అసుఖలింగపరవశానోన్యగర్భవి
స్ఫురణ నిత్యసత్యశరణపదము
తా ననంగ చేతత్త్వంబు లింగైక్య
మివియ ష ంబు లీశ్వరాంశ!. 238

తరువోజ:—

బాలుండు ద్రావినపాలసారంబు
పసరంబు కలగన్న పదపదార్థములు
కాలినయినుము [1]క్రాగఁగఁ బడ్డనీరు
కపివరు దేహాంబుగత మైనడొక్క
పోలంగఁ జచ్చిన బొంవిశబ్దంబు
భువిలో నపుంసకుపుత్రుచరిత్ర
తాలోష్ఠసంపుటార్థము గానిపదము
తలఁపఁగ లింగైక్యతత్త్వంబుననువు. 239

క. ఈవిధమున వేదపురా
ణావిష్కృతసారసూక్తులం దొనరింపం
గా విదితం బగునీ కృతి
భూవినుతం బగును భక్తిపూజ్యత వెలయున్. 240

క. అసమగురులింగజంగమ
ప్రసాదభక్తస్థలములఁ బరిపూర్ణం బై
యెసఁగులసత్కావ్యము నీ
కసలార నభీష్టదాయి యగుఁ ద్రిపురారీ!. 241

క. శివ మస్తు భక్తినిత్యో
త్సవ మస్తు కుటుంబమిత్రసకలాశ్రితసం
భవపూర్తి రస్తు విభవో
ద్భవ మ[2]స్తులనీల కంయుపయఁ గృతిపతికిన్. 242

---

1. క్రాగఁగ. 2. మస్తు సునీల.

తరువోజ:—

నవరసాంచితభక్తి నానాప్రయుక్తి.
నలిఁ బొల్కుటకికి సోమనాథుండు సెప్పె
ప్రవిమలం బై యనుభవసార మనఁగ
[1]భార్గిజ్ఞు సద్భక్తిపరు లుత్సహింప
సవిశేషభక్తిమై సద్భక్తసభలఁ
జదివిన విన్న నాసక్తి వ్రాసినను
గవితావిశేషంబు గారవించినను
గరుణించు శివుఁడు మంగళమహాశ్రీలు. 243

---

1. శివభక్తవరులు మించినవేడ్కఁ బొగడ.

చెన్నపురి: వా॥ గ్రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వాణి' ముద్రితము—1-8-1955

అనుభవసారము

కఠినపదములకు, సాంకేతికపదములకు వ్యుత్పత్తులు

పద్యము. పదము.

1. గురువు = దీక్షాగురువు. లింగము= పరబ్రహ్మము, శివుఁడు. జంగమము= చరలింగము; జీవరూపమునఁ జరించు శివుఁడు; శివభక్తుడు. పశువులు= జీవులు.

4. పాశము=భవము; ఆణవిక, కార్మిక, మాయామలరూపకముగ జీవుల నంటియుండునది.

7. ఏకవీరుద్రో...=రుద్రుఁ డొకఁడే దేవుఁడు. రెండవవాఁడు లేఁడు. అణోరణీయాన్...=అణువుకంటెను జిన్నది. మహత్పదార్థముకంటెను గొప్పది. అవాఙ్మనోచర=వాక్కునకు మనస్సునకుఁగూడ నతీతమై కనరానిది.

8. సర్వవేదేష్వతోభవత్ = సమస్తము నందుండియే (లింగమునఁగాఁ బరబ్రహ్మము)నుండియే యుద్భవించినదని సకలవేదములు చెప్పును. శ్వపచోపి...=లింగార్చనమునం దాసక్తుఁడైనచోఁ జండాలుఁడైనను మునిశ్రేష్ఠుఁడే. సరుద్రవ... = భూతల మున నతఁడే (శివభక్తుఁడే) రుద్రుఁడు. అతనియండే శివుఁడు సన్నిహితుఁడై యుండును. సచ పూజ్యో = నావలెనే యతఁడు గూడఁ బూజింపఁదగినవాఁడు.

పద్యము. పదము.

9. రుద్రేణాత్తమశ్నంతి=శివున కర్పిత మయి యాతనివలన భుజింపఁ బడినదే భుజింతురు, పూనమొనర్పఁ బడినదే క్రోలుదురు.

11-9. అతిక్లిష్టం...= శివార్పితము కానిపదార్థము మిక్కిలి యపవిత్ర మయినది. లోభాన్నధారయేత్ = శివనిర్మాల్యమును లోభముచే ధరింప రాదు. ప్రసాదమేవభోక్తవ్యమ్ = శివప్రసాదమే భుజింపఁ దగినది. మలహరుఁడు = శివుఁడు.

13-18 భగోడగము=(1)బూటకము. (2) నిస్సారము. (3) సల్లాపము; గోపతి = శివుఁడు.

14-24. గురులింగము = లింగమున (శివున) కభిన్నుఁడైనదీక్షా గురుఁడు. హస్తజాతుఁడు=గురుఁడు హస్తమస్తకసంయోగమొనర్చి చిత్కళాన్యాస మొనరించినంతనే భౌతికశరీరమే లింగశరీరముగ మాఱుటచే ద్విజన్మ మొందినవాఁడు = శిష్యుఁడు.

26 సంవిత్పదము = విజ్ఞానపదము.

15-27. లింగమర్షనము =ఆంతరంగిక ముగ లింగాంగసామరస్య (శివజీవైక్య)మున కయికావించు కేళి. శరణులు = శ్రుతిపతినివలె నన్య

పద్యము. పదము.

బుద్ధితో శివుఁడే శరణమని దృఢ
నిశ్చయముతోఁ గొలుచుభక్తులు.

15-28. పదడు = మన్ను.

31. హంసక్షీరమివాంభసి = హంస నీరమును క్షీరమునుండి వేఱుచేయు

16-35. లెప్పఁబు=లక్ష్యము. [నట్లు.

24-70. ఊరపడించు=తొందరపడు.

71. ఊరువిడి=సంపద; రూపము.

72. అలయమి=విసుగునొందకుండుట.

25-75. ఒడమి = ధనము. కొనియా డక = లక్ష్యము చేయక.

26-93. నికము = నిక్కము. ఒడ్డరి యడ్డరి = కల్లబొల్లి.

27-83. కైలని = ఎడిరి.

85. పాలసుఁడు = నీచుఁడు.

87. పాదలి = అధముఁడు.

28-92. బ్రాఁతులె = అరుదులే = పొందరానివే.

30-90. ఎడమడుగు=వైషమ్యము.

101. బ్రేఁగు=ఆసాధ్యము.

31-104. క్రేఁపు=దూడ. మొదవు=గోవు. [మొసంగక.

32-111. తను విడువక = శరీర

3-114. వంటని=అలవడని. పెంట=అతిశయము; పెంపు. రెంటికినెడ తాకి చెడ్డరేవనిభంగిన్ = ఈ జాతీయోక్తినిగూర్చి చాలఁ జర్చ లీ వఱలో జరగినవి. రేవఁ డను చాకలి యొకనదియొడ్డున రెండు

పద్యము. పదము.

రేవులుపెట్టి బట్టలుదుకుచుండఁగా నొకనాఁడు నదికి వఱద వచ్చుటఁ గాంచి, తనదగ్గఱి నున్న రేవునందలి చాకి పొనలందలి బట్టలను ముందుగా దూరమునకు గొనిపోయి జాగ్రత్త సేయక వాని నీటవిడిచి రెండవరేవునందలి బట్టలకయి యేఁగఁగా నీ నడుమ వెల్లువవచ్చి రెండురేవులలోని బట్టలు గూడ గొట్టుకొనిపోయె ననుట యిందలి యైతిహ్యము. కాని కొందఱు పండితులు "శుంబేకఃకారికాంవేత్తి, తంత్రంవేత్తి ప్రభాకరః, మండనస్తూభయంవేత్తి, నోభయంవేత్తి రేవణః" అనుశ్లోకమునం దుదాహృతుఁడయిన రేవణునిగూర్చి యే యీ సామెత యేర్పడిన దని తలంచుచున్నారు. ఉపలబ్ధములయిన యాంధ్రగ్రంథములలో దీనిని సోమనాథుఁడే యీ యను భవసారమున మునుముందు వాడినట్లు కనవచ్చుచున్నది. ఇందలి "ఎడతాకి" యనుపదమును జాకి వాని కథకే స్మారకముగా నున్నది. మనుచరిత్రము, గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము, పీనవీరన జైమిని భారతమునందును "రెంటికిం జెడినరేఁడు" అని మాత్రమే ప్రయోగింపఁబడినది.

పద్యము. పదము.

33-115. కించు = నీచుఁడు.

34-121. కొండాడు=విహరించు.

122. తాఱు = తొలఁగు; మఱుఁగు పడు.

123. భవి = భవముకలవాఁడు; అభ [క్తుఁడు.

35-127. పొరుగక = నశింపఁగా.

129. చెనయు = ఎదురొక్కు, కల హించు.

36-131. ఉపాదేయము = గ్రహిం పఁదగినది.

37-136. తలఁకమి = జంకులేకుండుట.

39-150. అర్థిదోషం నపశ్యతి = (భక్తుఁడు), అర్థియందలి దోష ములఁ దిలకింపఁడు.

41-158. ఆర్యానాథుఁడు=శివుఁడు.

42-159. కించిద్దళంవా చులుకోద కంవా = ఇంచుకపత్రిగాని, పుడి సెడు జలముగాని (శివున కర్పిం చిన). చేవేంద్రలక్ష్మీపదం తేద దాసి = మహేంద్రైశ్వర్యపదవిని వానికొసంగుమవు.

43-165. త్రైలింగార్చన=ఇష్టప్రాణ భావలింగపూజ; (లేక) హరలింగ, గురులింగ, చరలింగపూజ.

44-172. మమమాతా వంధ్యా = నాతల్లి గొడ్రాలు (అసంభవమనుట. ఆమె యట్టి దయినచోఁ దా నెట్లు పుట్టెను.)

పద్యము. పదము.

174. గ్రామోన్మాస్తి కుతస్సీమా = డొరే లేనప్పుడు పొలిమేర యెక్కడిది? అస్తవ్యస్తులు = సరియగు దారిని జొంపనివారు.

45-177. అపునర్భవ సుఖరాశి = (చావు పుట్టుకలులేని) మోక్ష సుఖాతిశయము)

46-181. ఉమామాతా....=పార్వతి తల్లి, రుద్రుఁడు తండ్రి, ఈశ్వ రుఁడు కులకర్త.

47-184. మద్భక్తావిగతకల్మషా = నాభక్తులు పాపరహితులు.

48-191. ముప్పదియాఱు=షట్త్రింశ త్తత్త్వములు.

194. పరసమయప్రవిష్టాలుర=పరమ తీయుల సిద్ధాంతములను ఛేదించు వారు. [కపుఁ బల్కులు.

50-209. సుంకరిమాటలు = వ్యతిరే

54-210. ఇబ్బడి=రెండవ.

55-215. గెలుచ్చిచ్చికీడు వడుట = ఎదుటిభక్తునకు గెలుపొసంగి తా నోటువడుట.

59-228. ఎడకాఁడు = దూత.

60-232. సంబవ్రలఁ=సాదరక్షులు.

61-233. నెళవు = మర్మము.

234. భవభయాడులఁ దెలియుక = భవభయములనుండి విముక్తుఁడయి నిర్మలుఁడు (ప్రసన్నుఁడు) అగుని.

శుద్ధపత్రిక

పుట.	పద్యము.	పాదము.	తప్పు.	ఒప్పు.
10	8	1	వేదేష్యతో	వేదేష్యతో
11	9	1	రుద్రేణాత్త	రుద్రేణాత్త
13	19	3	చిత్తుఁడు సత్య	చిత్తుఁ డసత్య
15	29	4	లపనము	లసనము
16	32	1	భృంగిరిట	భృంగిరిటి
18	42	2	కులగిరిపతి	కులగిరిపని
20	52	2	తలిదండ్రి	దలిదండ్రి
35	127	4	యతిశాంతాత్మా	నతిశాంతాత్మా
43	167	1	నేడ్డెఱి	యేడెఱి
	168	3	వారిఁ	వారి
	169	1	ననయంబు	యనయంబు
	170	4	యుండ	యుండు
	174	2	కుతస్సమ	కుతస్సీమ
56	218	1	సద్విద్యుక్తులక్	సద్విధ్యుక్తులక్
59	229	2	నాథ	నాథు
60	232	2	చోసి	చోసీడ
	233	5	ఁజతురత	చతురత
61	233	7	ఁదత్వంబు	తత్త్వంబు
			ఁజదము	పదము

3

ప్రతి 1-కు రు. అ.

అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	4	0
ఆంధ్రభారతవివర్ణనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిది		1	8
ఆంధ్రనామసంగ్రహము, పద్యకావ్యము, మూలము	...	0	4
డిట్టో సటీక	...	0	10
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబమిశ్రుంటువు కలిత్	...	2	0
ఆనందరంగరాట్పాలిపము	...	1	8
ఆంధ్రభాషాభూషణము, విమర్శనో	...	0	6
ఆంధ్రశ్రీమద్రామాయణము—జనమంచి శేషాద్రిశర్మగారిది,			
3 సంపుటములు	...	15	0
7 సంపుటములు	...	16	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	1	4
ఉత్తరరామాయణము, చక్రనివర్తి	...	6	0
కవికంఠోక్తి	...	0	4
కవిజనాశ్రయము	...	1	0
కవిసుధాశయవిచ్ఛేదము, అడిదము సూరకవి	...	1	4
కవిరాజమనోరంజనము	...	1	4
కవిహృదయరంజనము	...	0	12
కళాపూర్ణోదయము	...	4	0
,, లఘుటీకానుక్రమణికతో	...	5	5
కల్పవల్లీవిలాసము	...	0	2
కవిగజాంకుశము	...	0	4
కృష్ణరాయవిజయము	...	1	0
కాశీఖండము, శ్రీనాథనిధి	...	3	8
శ్రీ డాబీరామము, శ్రీకృష్ణభరాయకృతము	...	1	8
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	8

70 RGK101B181

ప్రతి 1-కి రూ. అ.

కుమారసంభవము, నన్నెచోడకృతము ... 5 0

గజేంద్ర మోక్షము, సటీక ... 0 10

గయోపాఖ్యానము, ద్విపద (కృష్ణార్జునసంవాదము) గోపమంత్రిది 0 8

గద్యపద్యసంగ్రహము, విద్వాన్ జ. వే. సుబ్రహ్మణ్యశర్మగారిది 1 6

గయోపాఖ్యానము, రామనామాత్యునిది ... 0 12

గరుడాచలము-యక్షగానము, పెద్దచ్చు ... 0 4

గణికాగుణప్రవర్తనతారావళి ... 0 4

గీతమంజరి, చిలకమర్తి లక్ష్మీనరసింహము ... 0 4

చాటుపద్యకుసుమంజరి, ప్రథమభాగము ... 1 12

చిత్రభారతము, చరిగొండ ధర్మనగారిది ... 1 8

చెన్నపురీవిలాసము ... 0 8

చెన్నబసవపురాణము, అత్తలూరి పాపకవి ... 1 8

ఛందోదర్పణము (అనంతుని ఛందస్సు) ... 2 0

జైమినీభారతము, పిల్లలమర్రి పినవీరభద్రకవి ... 2 8

తెనుగుసామెతలు ... 0 4

దశావతారచరిత్ర, ధరణిదేవుల రామయమంత్రి ... 4 0

దసరాపద్యములు ... 0 3

దేశింగురాజుకథ (జంగంకథ) ... 0 8

ధనాభిరామము, నూతనకవి సూరనకృతము ... 0 12

ధ్రువోపాఖ్యానము, సటీక (భాగవతములోనిది) ... 0 12

నరసభూపాలీయము, సటీక (కావ్యాలంకారసంగ్రహము) 3 0

నలోపాఖ్యానము, సటీక ... 0 12

నలచరిత్ర, ద్విపద, చక్రపురి రాఘవాచార్యప్రణీతము ... 2 4

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

పోస్టుబాక్సు 1372, 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.1.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	RGK101B121
పుస్తకం పేరు	అనుభవసారము
తారీఖు	05 December 2024
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	73
పెద్ద సైజు పేజీలు	140
ఖాళీ పేజీలు	140
లేని పేజీలు	140
తయారు చేసినది	Sravanthi
పేజీలు విడదీసినది	Sravanthi
స్కాన్ చేసినది	Naveena
పరీక్ష చేసినది	NANDINI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	